
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 10, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు



# సామాగ్రి పంపిణీకి.. సన్నద్ధం

- ముగిసిన ఎన్నికల ప్రచారం
- అంతట నిశ్శబ్దం
- మంత్రులు, ఎమ్మెల్యేలు విస్తృత ప్రచారం
- ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- మద్యం దుకాణాలు బంద్
- ఈనెల 10, 11న స్థానిక సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు






2లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : వారం రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రచారం హోరెత్తింది. వీధులన్నీ మైకులతో, సభలు, సమావేశాలు, ర్యాలీలతో, నినాదాలతో మారుమోగాయి. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచార సమయం ముగియడంతో ఒక్కసారిగా మున్సిపాలిటీల లో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 17 మున్సిపాలిటీలు, నల్లగొండ కార్పొరేషన్ కు జరగనున్న ఎన్నికల నిమిత్తం నేడు పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేసేందుకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ మెటీరియల్ ఎన్నికల సిబ్బందికి అందజేయనున్నారు. నేటి సాయంత్రానికి సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది.



2లో..

- పౌష్టికాహార పథకాల పర్యవేక్షణకు కొత్త అధికారాలు
- అక్రమాల కట్టడికి 11 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీలు

# సర్పంచ్‌ల చేతికి.. అంగన్‌వాడీలు!

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: గ్రామ పాలనకు రాష్ట్ర ప్రభుత్వం కీలక మలుపు తిప్పింది. గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా అప్పగిస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అందాల్సిన పోషకాహారంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

గ్రామాల్లో రెండేళ్లపాటు ఎన్నికైన పాలక వర్గాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ పూర్తిగా గాడితప్పినట్లు ప్రభుత్వం గుర్తించింది. అనేక చోట్ల పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో తాజాగా కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గాల ద్వారా నేరుగా పర్యవేక్షణ చేపట్టాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంలో భాగంగా ప్రతి గ్రామంలో సర్పంచ్ ఛైర్మన్‌గా 11 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నారు. అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్ఎం, ప్రభుత్వ పాఠశాల సైన్స్ టీచర్,



# ఇక.. ప్రలోభాల ఎర!

- డబ్బు,మద్యం మోతలో ముగిసిన మున్సిపల్ ప్రచారం
- సోమవారం సాయంత్రంతో ముగిసిన ప్రచారం
- కాంగ్రెస్ ,బిఆర్ఎస్‌కు ప్రతిష్ఠాత్మక సమరం

2లో..

## సామాగ్రి పంపిణీకి సన్నద్ధం

మొదటి పేజీ తరువాయి..

ఈనెల 11న ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం ఐదు గంటలకు ముగుస్తుంది. ప్రచార చివరి రోజు ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఆయా జిల్లాల పార్టీల అధ్యక్షులు, పోటీలో నిలిచిన అభ్యర్థులు విస్తృత ప్రచారం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సుడిగాలి పర్యటన చేశారు. హామీల వర్షం గుప్పించారు. ఇక జిల్లా కలెక్టర్లు పోలింగ్ నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి మున్సిపాలిటీ కేంద్రంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లు ఆదేశించారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో కలెక్టర్లు ఎస్పీ, ఆర్డిఒ, మున్సిపల్ కమిషనర్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో సూచనలు చేశారు. కలెక్టర్లు చంద్రశేఖర్, తేజస్ నందలాల్ పవర్, హనుమంత రావు లు పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ విషయమై సూచనలు చేశారు. ప్రతి మున్సిపల్ కేంద్రంలో జోనల్ ఆఫీసర్, ఆర్వోలవారీగా డిఆర్సి కేంద్రాలు ఏర్పాటు చేయాలని పోలింగ్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్స్ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి ఎస్కార్టు వాహనంతో మాత్రమే వెళ్లాలని ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, బృందాల సభ్యులు అప్రమత్తంగా ఉండి డబ్బు మద్యం పంపిణీ చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు మున్సిపాలిటీల పరిధిలో మద్యం దుకాణాలను మూసి వేయించారు. తిరిగి ఈనెల 11న సాయంత్రం ఐదు గంటల తర్వాత మద్యం దుకాణాలను తెరవాలని ఎక్సైజ్ అధికారులకు కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నిబంధనల మేరకు వైన్ షాపులు బంద్ చేయించారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లను డీజీటీ వాహనంలో ముందు, వెనుక ఎస్కార్టు వాహనాలతో మాత్రమే స్ట్రాంగ్ రూములకు తరలించాలని మిగిలిన బ్యాలెట్ పేపర్లను జాగ్రత్తగా కవర్లో పెట్టి సీల్ వేయాలని పోస్టల్ బ్యాలెట్ పేపర్లను వార్డుల వారీగా విభజించి కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవలసి వస్తుందన్నారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కు వినియోగించుకుంటున్న అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ భవనాలు అన్నింటికీ ఈనెల 10, 11న రెండు రోజులు స్థానిక సెలవుదినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల సిబ్బందిని నియమించారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెబ్ కాస్టింగ్ అమలు చేస్తున్నారు. సీసీ కెమెరాల నిఘా లో పోలింగ్ జరిగేలా చర్యలు చేపట్టారు. ఇది ఇలా ఉండగా ఎన్నికల ప్రచారం ముగియడంతో వివిధ పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే కార్యక్రమాలకు తెర లేపుతున్నారు. డబ్బు, మద్యం, చీరలు, బహుమానాలు అందజేసి ఓట్లు వేయించుకునే పనిలో నిమగ్నమయ్యారు. పోలింగ్ ప్రారంభమయ్యే వరకు వివిధ పార్టీల అభ్యర్థులు ఇక అదే పనిలో ఉండనున్నారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం సూర్యాపేట జిల్లాలోని నేరేడుచర్ల, తిరుమలగిరి, సూర్యాపేట, హుజూర్నగర్, కోదాడ మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుడిగాలి పర్యటన చేశారు. ప్రభుత్వము పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు రూట్ మ్యాప్ రూపొందించామన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. పట్టణాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వము రూట్ మ్యాప్ రూపొందించింది అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలు వార్డుల్లో ప్రచారం చేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ గెలుపుతోనే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. సూర్యాపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పలు వార్డులలో ప్రచారం చేశారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో సూర్యాపేట మున్సిపాలిటీ గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు కూడా మున్సిపాలిటీల పరిధిలో ప్రచారం చేశారు. ఇది ఇలా ఉండగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి చివరి రాండమైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రమేష్, కలెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 571 మంది పిఒలు, 571 మంది ఏపీవోలు 1713 ఓ పి ఓ లు మొత్తం 2855 మంది సిబ్బందికి ర్యాండమైజేషన్లో పోలింగ్ విధులను కేటాయించారు. ఈనెల 11న నిర్వహించే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లకు సంబంధించి నేడు పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసేందుకు ఎన్నికల అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది.



## ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో నిషేధాజ్ఞలు అమలు

**: పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లాలోని మునిసిపాలిటీలకు నిర్వహిస్తున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం సోమవారం సాయంత్రం 5.00 గంటలతో ఎన్నికల ప్రచారం ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.ప్రచారం ముగిసిన అనంతరం అమల్లోకి వచ్చే ప్రచార నిషేధ కాలం ( సైలెన్స్ పీరియడ్) సమయంలో ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారం, మైక్‌లు, లౌడ్ స్పీకర్లు, ప్రచార వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు లేదా ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.అదేవిదంగా సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా ఎలాంటి ఎన్నికల ప్రచారం, అభ్యర్థులకు అనుకూలంగా లేదా వ్యతిరేకంగా సందేశాలు పంపడం నిషేధమని తెలిపారు. ఈ అంశంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ రోజు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరగేలా జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించడం జరిగిందని, ఫ్లయింగ్ స్క్వాడ్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు.ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ మద్యం రవాణా, నగదు పంపిణీ, బెదిరింపులు,శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు సూచనలు చేస్తూ, ఎన్నికల నిబంధనలను గౌరవించి, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు అధికారులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## సర్పంచ్‌ల చేతికి అంగన్‌వాడీలు!


మొదటి పేజీ తరువాయి..

రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లులు కమిటీ సభ్యులుగా ఉంటారు.ఈ కమిటీ ప్రతి నెలా అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న బియ్యం, పప్పు, బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను, పంపిణీని తనిఖీ చేస్తుంది. అలాగే ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని కూడా పర్యవేక్షిస్తుంది. లక్షల రూపాయల విలువైన పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడటం ఈ కమిటీ ప్రధాన బాధ్యతగా ప్రభుత్వం పేర్కొంది.ఈ నిర్ణయంతో గ్రామ స్థాయిలో పౌష్టికాహార పథకాల అమలుపై ప్రజాప్రతినిధుల నేరుగా నియంత్రణ పెరగనుందని, అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతం కానుందని అధికారులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 17 82 గ్రామపంచాయతీల్లో ఇటీవల నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు అంగన్వాడి కేంద్రాలపై పర్యవేక్షణ చేయనున్నారు.

## ఇక.. ప్రలోభాల ఏర!

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రంతో అధికారికంగా ముగిసింది. ప్రచారం చివరి దశలో మద్యం, నగదు పంపిణీ ఆరోపణలు జోరందుకోవడంతో ఎన్నికల క్షేత్రం పూర్తిగా ప్రలోభాల ఏరగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ ఎన్నికలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ప్రతిష్ఠాత్మక సవాల్‌గా మారాయి. ఇప్పటికే ఉన్న పట్టు నిలుపుకోవాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీ వ్యూహాత్మక ఎత్తులు వేస్తుండగా, మెజార్టీ స్థానాలను గెలుచుకుని మున్సిపాలిటీలపై ఆధిపత్యం సాధించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ పై ఎత్తులు వేస్తోంది. ఇరుపార్టీల మధ్య తీవ్ర




పోటీ కొనసాగడంతో ప్రతి వార్డు కీలకంగా మారింది.ప్రచారం ముగియడంతో ఎన్నికల యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఎన్నికల సామాగ్రి ఇప్పటికే చేరింది. ఈవీఎంలు, వీవీప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు తదితర పరికరాలను కట్టుదిట్టమైన భద్రత మధ్య తరలించారు.

నేటి సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది చేరుకోనున్నారు. రేపు పోలింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. సున్నిత ప్రాంతాల్లో అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్లు, నిఘా బృందాలు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. మొత్తంగా జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా మారాయి. ఓటరు తీర్పు ఎవరి రాజకీయ వ్యూహాలకు మద్దతిస్తుందో పోలింగ్ అనంతరం తేలనుంది.

## ప్రైవేట్ హాస్పిటల్స్ ని తనిఖీ చేసిన వైద్యాధికారులు...

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఆదేశానుసారం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చైతన్య జిల్లాలోని కొత్తగూడెం మండలంలో లోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేయడం జరిగినది. రికార్డులు పరిశీలించడం జరిగినది బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ను సక్రమంగా నిర్వహించాలని, మరియు ఆఫ్లైన్ రిజిస్టర్లు ల్యాబ్ నందు మెయింటైన్ చేయాలని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో నాగలక్ష్మి మ్మ, హెల్త్ సూపర్వైజర్ దేవా, జూనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

# ప్రకృతి అనుకూలమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలి

### ఎంజియూలో ప్రకృతి విజ్ఞాన యాత్ర

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి ౦౯** ప్రకృతి, వైజ్ఞానికత మరియు రాజ్యాం గాన్ని పరిరక్షించుకోవాలనే నినాదంతో, విజ్ఞాన దర్శిని సంస్థ ఆధ్వర్యం లో గత నెల రోజులుగా సాగుతున్న ప్రకృతి విజ్ఞాన యాత్ర సోమ వారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి చేరుకుంది. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యం లో ఎం జి యు సెమినార్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ప్రకృతి కవి ఉద్యమ కారుడు జయరాజ్, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్ ముఖ్య అతిథు లుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హేతుబద్ధత వైజ్ఞానిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం, లోతైన పరిశీలన, సామాజిక అన్వయింపు ద్వారా శాస్త్రజ్ఞులుగా రూపొంది దేశ సేవ చేయవచ్చున్నారు. కవి, వాగ్గేకారుడు, ఉద్యమకారులు జయరాజ్ మాట్లాడుతూ మానవాళి మనుగడ ప్రకృతితో మమేకమై సయోధ్యతో మెలిగినప్పుడే సాధ్యమ వుతుందని, ప్రతి ఒక్కరూ ప్రకృతి స్పృహ కలిగి ప్రకృతి అనుకూలమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలి అన్నారు. కృతజ్ఞతా పూర్వకంగా జీవించడం, మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించినప్పుడే ప్రకృతి సమతుల్య సాధ్యమవుతుందన్నారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు, హక్కులతో పాటు బాధ్యతలను సైతం ప్రతి పౌరుడు గుర్తెరిగి ప్రవర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు అధ్యాపకులతో ప్రకృతి రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞను చేయించారు. విజ్ఞాన దర్శిని వ్యవ స్థాపకులు రమేష్ మాట్లాడుతూ మానవ మనుగడ వైజ్ఞానిక ఆవిష్కరణలపై



ఆధారపడి ఉందన్నారు. అనేక సవాళ్లకు సైన్స్ పరిష్కారాలు చూపి మానవ మనుగడ సుగమం చేసిన ఉదంతాలను ఆయన విద్యార్థులకు వివరించారు. మహనీయుల త్యాగ ఫలాలను రాబోవు తరాలకు బాధ్యతగా అందించాల్సిన గురుతర బాధ్యత విశ్వవిద్యాలయాలపై ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి జాతీయ భావాలతో, స్వలాభాలను వదిలి సేవా కార్య క్రమాల్లో నిమగ్నం అయ్యే అవకాశాలు ఎన్ఎస్ఎస్ ద్వారా సాధ్యమని, ఈ కార్యక్రమాల్లో ప్రతి విద్యార్థి పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ గంజి ఈశ్వర లింగం నేత్రదానం మరియు రక్తదానం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శని రాష్ట్ర ప్రతినిధి సురేష్ కుమార్, స్వరాజ్యం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా మారం వెంకటరమణారెడ్డి, డా జక్క సురేష్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా షరీఫ్, డా కిరణ్ మై, రమేష్ నాయక్, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో గృహిణి ఆత్మహత్యాయత్నం...

### పిల్లలతో సహా నిప్పంటించుకున్న వైనం.

### పరిస్థితి విషమం ఆసుపత్రి కి తరలింపు.





**చింతపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** అత్తవారింటి వరకట్న వేధింపులతోపాటు శారీరక, మానసిక వేధింపులు తాళలేక ఓ గృహిణి డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతోపాటు, ఆమే కన్న బిడ్డలపై డీజిల్ పోసి నిప్పంటించిన హృదయవిదారక సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, బాధితురాలి బంధువుల తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన గొడ్డటి లాలయ్య కుమార్తె శిరీషను హుమంతాలపల్లి గ్రామానికి చెందిన జబ్బు లక్ష్మయ్య పెద్ద కుమారుడైన జబ్బు శీనయ్యకు గత నాలుగు సంవత్సారాల క్రితం ఇచ్చి వివాహం చేయటం జరిగింది. కాల క్రమేనా శిరీష, శీనయ్య దంపతులకు రెండున్నర సంవత్సరాల మగబిడ్డ చేర్రి, ఏడు నెలల ఆడబిడ్డ పప్పి సంతానం కలిగారు. వివాహ సమయంలో అనుకున్నంతా కట్నం శీనయ్యకు అప్పజెప్పటం జరిగింది. అయినా సంతృప్తి చెందని శీనయ్యతో పాటు అతని కుటుంబ సభ్యులు పలుమార్లు అదనపు కట్నం కోసం శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని శిరీష తన తండ్రికి తెలుపగ, ఆయన నచ్చజెప్పి అత్తారింటికి పంపడం జరిగిందని ఆమె తండ్రి తెలిపారు. అయినప్పటికీ భర్త కుటుంబ సభ్యుల వేధింపులు తారాస్థాయికి చేరడంతో బాధ భరించలేని శిరీష సోమవారం ఉదయం తన ఇంటి ముందు ట్రాక్టర్లో లో డీజిల్ తీసి తనపై పోసుకోవడంతోపాటు, తన బిడ్డలయిన చేర్రి, పప్పిలపై డీజిల్ పోసి నిప్పంటించింది. మంటలు తాలలేక తల్లి, తారాస్థాయికి చేరడంతో బాధ భరించలేని శిరీష సోమవారం ఉదయం తన ఇంటి ముందు ట్రాక్టర్ డీజిల్ తీసి తనపై పోసుకోవడంతోపాటు, తన బిడ్డలయిన చర్రి, వప్పిలపై డీజిలోపోసి నిప్పంటించింది. మంటలు తాలలేక తల్లి, చిన్నారులు తీవ్రంగా అరవడంతో చుట్టుపక్కల వారు గమనించి మంటలు ఆర్పి, వారిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శిరీషతోపాటు చిన్నారులకు తీవ్రగాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ఓ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితురాలి భర్త శీనయ్య, అత్తమామా, మరిది, ఆడబిడ్డలపై శిరీష తండ్రి గొడ్డటి లాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

# కెవైసి తోనే సురక్షితమైన బ్యాంకింగ్

### జి. జయప్రకాష్, లీడ్ బ్యాంకు జిల్లా అధికారి.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి పిలుపుమేరకు కెవైసి తో సురక్షితమైన బ్యాంకింగ్ కి సంబంధించి అవగాహన పెంచేందుకు ఆర్థిక అక్షరాస్యత వారం గా నిర్వహిస్తోంది ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు ములుగు జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని లీడ్ బ్యాంకు జిల్లా అధికారి జి. జయప్రకాష్ తెలిపారు. డిజిటల్ టెక్నాలజీ రోజు రోజుకి కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో సైబర్ నేరగాళ్లు కూడా వివిధ రకాలుగా డిజిటల్ టెక్నాలజీ ద్వారా ప్రజలను మోసం చేస్తూన్నారు. ఈ సైబర్ నేరాలపై దృష్టి పెట్టి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని జయప్రకాష్ తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, ఏవో రాజ్ కుమార్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనుమతి ఇచ్చిన జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ కి లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. జయప్రకాష్ ధన్యవాదములు తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల వేధింపులకి వ్యక్తి ఆత్మహత్య

**వెంకటాపురం ప్రభాత వార్త,**

వెంకటాపురం మండలం, తిప్పాపురం గ్రామానికి చెందిన కొమరం రామారావు అనే గిరిజనుడు సైబర్ నేరగాళ్ల బెదిరింపులు భరించలేక ప్రాణాలు తీసుకున్న విషాద ఘటన తిప్పాపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తిప్పాపురం గ్రామానికి చెందిన రామారావు అనే వ్యక్తి మొబైల్ ఫోన్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసి, పలురకాలుగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని మూడు రోజుల క్రితమే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అయినప్పటికీ వేధింపులు ఆగలేదని వారు వాపోతున్నారు. ఇక కుటుంబ సభ్యులను కూడా ఇబ్బందులకు గురిచేస్తామని నేరగాళ్లు హెచ్చరించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన కొమరం రామారావు శనివారం రాత్రి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆయనను వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ రామారావు ఆదివారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

**గరిడేపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన గరిడేపల్లిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. అబ్బి రెడ్డి గూడెం గ్రామానికి చెందిన చల్లా సోమయ్య (70) గరిడేపల్లిలోని పెట్రోల్ బంకులో పెట్రోల్ కోసం వెళ్తుండగా, కీతవారిగూడెం గ్రామానికి చెందిన పల్లెబోయిన రాదు మోటార్ సైకిల్ పై వస్తూ వెనకనుంచి సోమయ్య బైకును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో సోమయ్యకు తీవ్ర గాయాలు కావడంతో సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడ నుంచి హైదరాబాద్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. సోమయ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ తెలిపారు.

# తల్లి ప్రాణాలకే కష్టం తెచ్చిన కొడుకు అక్రమ సంబంధం

### ప్రియుడి తల్లిపై కత్తితో దాడి చేసిన ప్రియురాలు కేసునమోదు



**గరిడేపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** కొడుకు పెట్టుకున్న అక్రమ సంబంధం చివరకు కన్నతల్లి ప్రాణాల మీదకు తెచ్చిన సంఘటన మండల కేంద్రమైన గరిడేపల్లిలో సోమవారం చోటు చేసుకుంది. గరిడేపల్లి లోని గుండాల మిట్ట ప్రాంతానికి చెందిన కానుగు రాంబాబు అదే ప్రాంతానికి చెందిన మాధవి అనే మహిళతో అక్రమ సంబంధం ఉండగా, దీని కారణంగా తలెత్తిన వివాదంలో రాంబాబు తల్లిని మాధవి అనే మహిళ కత్తితో దాడి చేసిందని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు. రాంబాబు, మాధవి ల మధ్య కొంతకాలంగా అక్రమ సంబంధం ఉండటంతో ఈ విషయంలో రాంబాబు భార్య, మాధవితో జరిగిన గొడవలో రాంబాబు భార్యని కొట్టిందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న రాంబాబు తల్లి బక్కమ్మ రాంబాబు ప్రియురాలైన మాధవిని అడిగి ఎందుకు వెళ్ళగా అక్కడ జరిగిన వివాదంలో మాధవి కత్తితో బక్కమ్మ పై దాడి చేయగా గాయాలయ్యాయని తెలిపారు. ప్రస్తుతం బక్కమ్మ హైదరాబాదులో చికిత్స పొందుతుందని ఎస్సై వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

# ములుగులో 144 సెక్షన్ అమలు

### ఫిబ్రవరి 9 సాయంత్రం 5 నుంచి 12 వ తేదీ సాయంత్రం 5 వరకు ఆంక్షలు.

### గుంపులు, ర్యాలీలు, సభలకు నిషేధం.

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు మున్సిపాలిటీలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు-2026 సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం సెక్షన్ 144, భారతీయ నాగరిక భద్రతా సంహిత-2023లోని సెక్షన్ 163ను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పోలింగ్‌కు ముందు చివరి 48 గంటలు, పోలింగ్ అనంతరం 24 గంటలు అత్యంత సున్నితమైనవిగా పరిగణించబడతాయని చెప్పారు. ప్రజా శాంతి భద్రతల దృష్ట్యా ఈ ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 9 సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి ఫిబ్రవరి 12 గురువారం సాయంత్రం 5 గంటల వరకు మొత్తం 72 గంటలు మున్సిపాలిటీ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో ఎవరూ గుంపులుగా చేరడం, ర్యాలీలు, ఊరేగింపులు, ప్రజా సమావేశాలు నిర్వహించడం నిషేధమని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా ప్రజలందరూ సహకరించి చట్ట నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ కోరారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం

**నడిగూడెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడిన ఎక్లాష్ఖాన్‌పేట తండాలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి స్లాబ్ పనులు సోమవారం విజయవంతంగా పూర్తి చేశారు. అంతేకాక, దీర్ఘకాలంగా గ్రామాన్ని వేధిస్తున్న లోవోల్టేజ్ విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామంలో ఉన్న 15 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌గా మార్చడం ద్వారా విద్యుత్ సరఫరా మెరుగుపడింది. గ్రామపంచాయతీ త్రాగునీటి మోటార్లకు త్రీ ఫేజ్ లోవోల్టేజ్ సమస్యను నివారించేందుకు ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం తో నీటి సరఫరా నిరంతరం జరుగుతుంది. ఈ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయడంలో సహకరించిన నియోజకవర్గ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి, పంచాయతీ రాజ్ అధికారులకు, విద్యుత్ శాఖ అధికారులకు సర్పంచ్ ధారావత్ వరలక్ష్మి వెంకట రమణలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, విద్యుత్ శాఖ లైన్‌మన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**కోదాడ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

ఈ నెల 11న జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా స్థానిక సీసీ రెడ్డి కాన్వెంట్ నందు ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించి తగు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని, లైటింగ్, టాయిలెట్స్, త్రాగునీరు, భోజనం ఏర్పాట్లు చేయించాలని, సిబ్బందిని, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు పోలింగ్ కేంద్రాలకు చేర్చుట గాను ఎస్కార్ట్ వాహనంతో వెళ్లాలని, బ్యాలెట్ బాక్స్ లు సరిగ్గా ఉన్నాయా లేవో సరిచూసుకో ని సిబ్బందికి ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. అనంతరం తమర బండ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి క్లాస్ కి వెళ్లి , విద్యార్థులతో ఇంట్రాక్షన్ అయ్యారు , పదవ తరగతి పరీక్షలు త్వర లో జరగనున్న దృష్ట్యా విద్యార్థులు కష్టపడి చదివి నూటికి నూరు మార్కు లు తెచ్చుకోవాలని, అలాగే సైన్స్, మాథ్స్ , ఇంగ్లీషులో ఎక్కువ మార్కులు స్కోర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారా యణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసిల్దార్ వజీద్ అలీ పాల్గొన్నారు.

## అంగన్వాడి పర్యవేక్షణ నూతన కమిటీ ఎన్ని క

**అనంతగిరి ఫిబ్రవరి 09 ప్రభాత వార్త:**

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడి పర్యవేక్షణ నూతన కమిటీనీ ఐసిడిఎస్ సూపర్వైజర్ గుగులోతు రజిని, స్థానిక సర్పంచ్ నకిరికంటి నాగేంద్రమ్మ ఎల్లయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రజని మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్రమాలకు తావు లేకుండా పర్యవేక్షించే రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులకు బాధ్యతలను అప్పగించారని చెప్పారు. ఈ కమిటీకి సర్పంచ్ ఛైర్మన్‌గా, అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, సైన్స్ బోధించే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు, విశాంత ఉద్యోగి, ఏఎన్ఎం, చిన్నారుల తల్లులు సభ్యులుగా ఉంటారనీ అన్నారు. ప్రభుత్వం నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న సరకులు ప్రతినెలా వచ్చేలా సర్పంచ్ నేతృత్వంలోని ప్రత్యేక కమిటీ పర్యవేక్షిస్తు ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తారన్నారు. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందించే భోజనం నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తారని తెలిపారు. పిల్లలు, గర్భిణులతో పాటు కేంద్రాలకు వచ్చే వారికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని, అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి నెలా బాలామృతం, బియ్యం, కందిపప్పు, పాలు, గుడ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను లబ్ధిదారులకు అందేలా చూడడం కమిటీ బాధ్యత అని తెలియజేశారు. అనంతరం సర్పంచ్ నాగేంద్రమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ కేంద్రాల బాధ్యత సర్పంచులకు అప్పగించడం అభినందనీయమన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు సుగుణ, నరసమ్మ, సునీత, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



**. కోదాడ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ తెలిపారు. హైదరాబాద్ లోని ప్రముఖ ఉత్పత్తి రంగ కంపెనీలు అయిన ప్రీమియం సోలార్ రేడియంట్ కంపెనీ, ఫోక్స్ కాన్ కంపెనీ, లార్స న్ అండ్ ట్యూబ్రో సంస్థల ఆధ్వర్యంలోని మూడు కంపెనీలు నియామకాలు జరిపినట్టు ఆయన తెలిపారు. మూడు కంపెనీ లమానవ వనరుల ప్రతినిధులు శ్రీనివాస రావు, ప్రవీణ్ కుమార్, దీరజ్, కృష్ణవేణి, ఆధ్వర్యంలో నియామకాలు జరిగాయి. ఈ నియామకాలలో మొత్తం 164 మంది కళాశాల విద్యార్థినులు ఎంపిక అయినట్టు మానవ వనరుల ప్రతినిధులు తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థి నులకు నాలుగు లక్షల వరకు వార్షిక వేతనం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఎంపికయిన విద్యార్థి నులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, టీపీవో పుష్పలత, అధ్యాపకులు అభినందించారు.

## చదువులపై ప్రభావం చూపుతున్న ఎన్నికలు

**నడిగూడెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

ఎన్నికలు పదవ తరగతి విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతున్నాయి. గత డిసెంబర్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా జరగగా ఉపాధ్యాయులు ఎన్నికల విధులకు హాజరయ్యారు. ఎన్నికల శిక్షణ, పోలింగ్ తదితర కార్యక్రమాల్లో విధులను నిర్వహించిన ఉపాధ్యాయులు ప్రస్తుతం మున్సిపాలిటీ ఎన్నికల విధులకు సిద్ధమయ్యారు. శిక్షణలు కూడా ఇచ్చారు. దీంతో విద్యార్థులకు విద్యాబోధనకు అంతరాయం ఏర్పడింది. పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 14 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో కురసా ఎన్నికలు రావడంతో ఉపాధ్యాయులు ఎన్నికల విధులకు హాజరు కావడంతో సిలబస్ వెనుకబడి విద్యార్థులు తరగతులు కోల్పోవాల్సి న పరిస్థితి నెలకొంది. సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి, సూర్యాపేట మున్సిపాలిటీలలో 141 వార్డులు ఉన్నాయి. ఆర్వో, ఏఆర్ఓ, పిఓ, ఓ పి ఓ, జోనల్ ఆఫీసర్లుగా ఉపాధ్యాయులకు విధులు కేటాయించారు. జిల్లాలో 3,800 మంది ఉపాధ్యాయులు ఉండగా అందులో 2,273 మందికి ఎన్నికల విధులు కేటాయించారు. ఎక్కువ మంది ఉపాధ్యాయులకు ఎన్నికల విధులు కేటాయించడంతో కౌంటింగ్ ముగిసే వరకు పాఠశాలలకు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పరీక్షలకు సిద్ధం చేస్తున్న తరుణంలో ఎన్నికల విధులు ఉపాధ్యాయులకు కేటాయించడంతో ఫలితాలపై ప్రభావం చూపనుంది. విద్యార్థులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. పది విద్యార్థులపై ప్రభావం పడకుండా చూస్తున్నట్లు తెలిపారు.

## ముగిసిన మున్సిపల్ ప్రచార పర్వం..

**కోదాడ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచార పర్వం సోమవారంతో ముగిసింది. చివరి రోజు పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రచారం హోరెత్తింది. బ్యాండ్ బాజాలు, డప్పు చప్పుళ్లు, యువత కేరింతల మధ్య అభ్యర్థులు భారీ ర్యాలీలు నిర్వహించారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి వీధుల్లో సందడి చేశారు. ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులు స్వయంగా కార్యకర్తలతో కలిసి స్టెప్పులేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రేపు విరామం అనంతరం, బుధవారం ఉదయం నుంచే పోలింగ్ ప్రారంభం కానుంది.






## నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు



**నడిగూడెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

వేసవి కాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీలు ఏర్పాటు చేసి ముందస్తు ప్రణాళికలు చేపడుతున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇర్ఫాన్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కరివిరాలగ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ మారోజు పార్వతమ్మ అధ్యక్షతన నిర్వహించిన విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బోర్ మోటార్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని తెలిపారు. పైప్ లైన్లకు లీకేజీ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి మరమ్మత్తులు చేపట్టి నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అన్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉప, అంగన్వాడిలు సరిత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**నడిగూడెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

మండలంలోని సిరిపురం గ్రామంలో ఈనెల 12న కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, సోషల్ వర్కర్, ట్రస్టు ప్రధాన కార్యదర్శి చారు గుండ్ల ప్రవీణ రాజశేఖర్ తెలిపారు. కళ్ళు కనిపించని వృద్ధులు, కనుగుడ్డు పొర ఏర్పడిన వారికి ఉచిత ఆపరేషన్ కు అర్హులని తెలిపారు. కళ్ళజోడు సబ్సిడీ ధరకు రూ. 250 కి అందజేయనున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలపై సమీక్ష సమావేశం



**చిలుకూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవాలీశిది**

మార్చి 2026 పబ్లిక్ పరీక్షలలో 100 ఉత్తీర్ణత మరియు 70 శాతం మార్కులు సాధించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రధానోపాధ్యాయుల సమక్షంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎం గురవయ్య, ఎమ్మార్వో ధ్రువ కుమార్ మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలలో చిలుకూరు మండలంలో అన్ని పాఠశాలలు 100 ఉత్తీర్ణత మరియు 70 శాతం మార్కులు సాధించేటట్లు అందరూ కృషి చేయాలని కోరారు, తదుపరి అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ తమ పాఠశాలల యాక్షన్ ప్లానులను వివరించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గిరిబాబు, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, శివకుమారి, హనుమంతరావు, గొస్టిన్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణి కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

మునిసిపల్ సాధారణ ఎన్నికలు2026లో భాగంగా మిర్యాలగూడ మునిసిపల్ 48 వార్డుల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణి, స్వీకరణ కేంద్రాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 48 వార్డులకు 244 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఆయా కేంద్రాలకు ప్రెసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కు ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లేందుకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్స్, ఇతర సామాగ్రిని మంగళవారం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వాటి కోసం భారీగా షామియానాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన వాటిని పరిశీలించి లోటు పాట్లు ఉంటే సలహాలు, సూచనలిచ్చారు. ఆయన వెంట మునిసిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్, డిఇఇ వెంకన్న, మేనేజర్ జి.జ్ఞానేశ్వరి, టిపిఎస్ కె.అంజయ్య, రెవిన్యూ శాఖ ఆర్ఐలు టి.రామకృష్ణ, బి.సత్యనారాయణ, కృష్ణయ్యలున్నారు.




## నాగార్జునసాగర్.అభివృద్ధి మా అస్త్రం



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి.9**

మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి సోమవారం చివరి రోజు కావడంతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉధృతంగా కొనసాగింది. ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి నాయకత్వంలో నాలుగో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మంద గౌతమి రఘువీర్, ఐదో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పయర్ల బాబురావు, ఆరవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చందూలాల్ నాయక్‌లతో కలిసి ఆయా వార్డుల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.నందికొండ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి నూతన పైప్‌లైన్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, సీసీ రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్య పనుల బలోపేతం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసినట్లు వివరించారు. అలాగే పేదలు, మహిళలు, యువత సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పలు సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేశామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నందికొండను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు స్పష్టమైన ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతి వార్డుకు సమాన అభివృద్ధి అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ జెడ్పిటిసి కర్నాటి లింగారెడ్డి, మూడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రాజా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మద్దుకూరి రాంబాబు, రామకృష్ణారెడ్డి, గుంటి కోటేశ్వరరావు, రాష్ట్ర మహిళా నాయకురాలు కాయతి జానకి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బారాసలో పలువురి చేరిక

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 9.ప్రభాత వార్త :.**

మిర్యాలగూడ పట్టణంలోని నల్లవ వార్డు పరిధిలో గల ఈదులగూడ, రాంనగర్ బంధం, ఏనే తదితర కాలనీలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు సోమవారం పెద్ద బోయిన పెద్దిరాజు ఆధ్వర్యంలో బారాస రాష్ట్ర యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బారాసలో చేరారు. ఈ సందర్భంగాపార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం సిద్దార్థ మాట్లాడుతూ నాలుగవ వార్డు బారాస అభ్యర్థి చిమట వెంకట్రామయ్య యాదవ్ విజయాన్ని కాంక్షి స్తూ ఆయనకు మద్దతుగా సుమారు 50 మంది పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డ్ ఇంచార్జ్ ఆంజనేయులు యాదవ్, నాయకులు



చిమట శ్రీనివాస్ యాదవ్ , చిమట వినోద్ యాదవ్, నందకిషోర్ యాదవ్, చల్లా వెంకన్న, బొడ్డు నరేష్, దుర్గ, బంటు శీను, జన్నపాల విజయ్, యాదగిరి, సురేందర్, శంకర్ తదితరులు న్నారు.

## జానా వెంట ఆర్యవైశ్యులం

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 9:**



మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి వెంటే నడుస్తామంటూ హాలియా ఆర్యవైశ్యులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి మోకాలు ఆపరేషన్ తర్వాత మొదటిసారి వచ్చిన కుందూరు జానారెడ్డిని కలిసి శాలువాలతో సన్మానించి మా ఆర్యవైశ్యుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే నని మీ సూచన మేరకు ఐదవ వార్డులో చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్ ను గెలిపించుకుంటామని అదేవిధంగా మిగతా వార్డులలో ఉన్న ఆర్యవైశ్యులు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేస్తామని వారికి విన్నవించారు. వ్యాపార వర్గాల వారికి మీరు అందిస్తున్న భరోసా స్వేచ్ఛ మరువలేనిదని ఆర్యవైశ్య సోదరులు జానకు విన్నవించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని చిట్టిపోలు యశ్వంత్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య యువకులు హాలియాలో బైక్ ర్యాలీ నిర్వహించారు. జానా ను కలిసిన వారిలో సంఘ నాయకులు వీరమల్ల కృష్ణయ్య, చిట్టిపోలు యాదగిరి, తేలపోలు శేఖర్, వీరమల్ల కృష్ణయ్య, పాంపాటి శ్రీనివాస్, ప్రభాకర్, వెంకన్న, సతీష్, వెంకటేశ్వర్లు, శోభన్ బాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు

**నూతనకల్... ఫిబ్రవరి 09 ప్రభాతవార్త...**

నిషేధిత పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై నాగరాజు తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఎడవల్లి గ్రామంలో తక్కెళ్ళపల్లి ప్రభాకర్ మామిడి తోటలో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు దాడులు నిర్వహించగా 5 మంది పేకాట ఆడుతూ పట్టుబడ్డారు వారి వద్ద నుంచి నాలుగు సెల్ ఫోన్లు 15 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు

## క్రీడలో రాణిస్తే మంచి భవిష్యత్తు

**ప్రభాతవార్త సుబేదారి:**

క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ ఖాన్ అన్నారు. సోమవారం హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో సీఎం కప్ 2025 జిల్లాస్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజీజ్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు మంచి పేరు వస్తుందని తెలిపారు. అంతర్జాతీయ చెస్ క్రీడాకారుడు అర్జున్, పారా ఒలంపిక్ లో కాంస్య పతకం సాధించిన దీప్తిదివాంజి మన జిల్లా క్రీడాకారులు కావడం గర్వకారణం అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనడం వల్ల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయవచ్చు అన్నారు. చాలామంది చిన్నారులు సెల్ ఫోనుకు అతుక్కుపోతున్నారని, తల్లిదండ్రులు గమనించి క్రీడల్లో పాల్గొనేలా సూచించారు.

## ఓరోజు కృష్ణమాచారి మృతి బాధాకరం

**మోతె.. ఫిబ్రవరి 9 ప్రభాత వార్త.**



..మండలం లోని సర్వారం గ్రామానికి చెందిన ఓరోజు వెంకన్న కుమారుడు కృష్ణమాచారి అనారోగ్య కారణాలతో మృతి చెందడం బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీతో పాటు ఏలూరి పార్వతమ్మ ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా కుటుంబానికి రూ.40 వేల ఆర్థిక సహాయంతో పాటు 25 కేజీల బియ్యం అందజేశారు. చిన్న వయసులో కుమారుడిని కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి పార్టీ, ఫౌండేషన్ తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం కృష్ణమాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి తండ్రి వెంకన్నను ఓదార్చి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూడు నాగేష్, ఉపసర్పంచ్ పల్స్ మల్సూర్, మండల బిఆర్ఎస్ నాయకులు మిక్కిలినేని సతీష్ బాబు, వడ్డే వీరయ్య, ఉప్పుల మల్లయ్య, హలవత్ మన్సూర్, వీరబోయిన మల్లమ్మ, ఓరోజు మధు, ఓరోజు వెంకటాచారి, వీరబోయిన యలమంచి, మేకల రామన్న, మేకరబోయిన శ్రీరాములు, కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## బ్రవరి 24న "ఛలో సెక్రటేరియట్" టిజిఎస్ ఆర్టీసి జెఏసి పిలుపు

**ఫిబ్రవరి 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

సోమవారం ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జెఏసి అత్యవసర సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి జెఏసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి.మౌలానా, కోకన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరి హాజరై ప్రసంగిస్తూ ఆర్టీసి కార్మికులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సుమారు రెండున్నర సంవత్సరాల నుండి జెఏసి ఆధ్వర్యంలో పలు ఉద్యమాల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి మరియు మంత్రుల దృష్టికి, యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికీ హామీల అమలుకు నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రధానంగా ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లపై ఆవిపరీతమైన పనిభారాలు మోపిందని, రోజుకు 16 గంటలు బలవంతంగా డ్యూటీలు చేయిస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారని, ఇంకా ఎంతకాలం ఈ బాధలు, కష్టాలు కార్మికులు అనుభవించాలని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు

## జిల్లాస్థాయి క్రీడలకు "ఆల్ఫా" విద్యార్థి ఎంపిక

**త్రిపురారం, ఫిబ్రవరి 9. ప్రభాతవార్త:.**



సీఎం కప్ 2026 క్రీడల నిర్వహణలో భాగంగా మండల కేంద్రంలోని ఆల్ఫా ఉన్నత పాఠశాలకు చెందిన మల్లేపల్లి అజయ్ అండర్ 15 బ్యాడ్మింటన్ క్రీడల్లో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎంఏ సలీం తెలిపారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ పాఠశాలకు చెందిన ఏడవ తరగతి అ ద్యార్థి విజయ్ ఈ నెల 6, 7 తేదీలలో మిర్యాలగూడ లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడల్లో బ్యాడ్మింటన్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి నట్లు తెలిపారు. జిల్లా స్థాయి క్రీడల నిర్వహణలో భాగంగా బ్యాడ్మింటన్ విభాగంలో ఎంపికై తమ సత్తా చాటనున్నట్లు తెలిపారు. ఆయనను పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఘనంగా బాలికల దినోత్సవం

**పెద్దవూర ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పిఎంసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గర్ల్స్ చైల్డ్ ఎంపవర్మెంట్ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాటికలు, పాటలు విద్యార్థులచే వివిధ రకాల వేషధారణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథులుగా మండల తాసిల్దార్ శ్రీదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తరి రాము, చంద్రకళ, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రమాదేవి, చంద్రమణి, మేరెమ్మ, సుశీల, లలిత, జానమ్మ, భవాని, సుశీల అలివేలు, పద్మావతి,హైమావతి పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీ సజావుగా నిర్వహించాలి



**చండూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీలో ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్ర శేఖర్ అన్నారు. సోమవారం ఆయన చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన చండూరు మున్సిపల్ ఎన్నికల డిఆర్సి సెంటర్‌ను తనిఖీ చేశారు. స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరి మెటీరియల్‌ను విభాగాల వారీగా లేబులింగ్ చేసి అమర్చాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సామాగ్రి రిజిస్టర్లు, చెక్‌లిస్ట్‌లను స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. మెటీరియల్ రిసీవింగ్, ఇష్యూ ప్రక్రియలు పూర్తిగా మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగేలా చూడాలని, సిబ్బంది రాగానే ముందుగా హాజరు తీసుకొని చెక్ లిస్ట్‌లో ఉన్న ఎన్నికల సామాగ్రిలో ప్రతి వస్తువును అందేలా చూడాలని అన్నారు. రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే పోలింగ్ సిబ్బంది, అధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా సిబ్బందికి సమయానికి భోజనాలు, తాగునీరు, సదుపాయాలు కల్పించాలని, సిబ్బంది వాహన పార్కింగ్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. విశ్రాంతి కోసం వేచి ఉండే ప్రదేశం, శౌచాలయాలు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్స్, లైటింగ్ వంటి మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. భద్రతా పరంగా సెంటర్‌లో సీసీటీవీ పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు, పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని, మెటీరియల్ భద్రతకు ఎలాంటి లోపాలు ఉండకూడదని తెలిపారు. సిబ్బంది సమన్వయంతో పనిచేసి, పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెటీరియల్ పంపిణీ జరగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా జరగాలంటే ప్రతి స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ రమాకాంత్ శర్మ, మున్సిపల్ కమిషనర్ మల్లేశం, ఎంపీడీవో బండారి యాదగిరి, తదితరులు ఉన్నారు.

## కురంపల్లి పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ



**చింతపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

చింతపల్లి మండలంలోని కురంపల్లి పల్లె దవాఖానను సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వాక్సిన్ రిజిస్టర్, మందుల నిల్వలను పరిశీలించారు సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంవహిస్తే ఎంతటివారినైనా సహించేది లేదని హెచ్చరించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఉప జిల్లా వైద్యాధికారి డా.రాహుల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వంశీకృష్ణ, సూపర్వైజర్లు పద్మ, ఏఎన్ఎం జయమ్మ, గాయత్రి, రవికిరణ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతి ఇంటర్నల్ మార్కుల తనిఖీలు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

పదో తరగతి విద్యార్థులకు ఇచ్చిన ఇంటర్నల్ మార్కుల నిర్ధారణ కు ప్రత్యేక బృందాలు పరిశీలన చేపట్టారు. సోమవారం రెండు బృందాలు గా తనిఖీలు చేపట్టారు. రాజేశ్వరపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, మరో బృందం వెంకటయ్య ల ఆధ్వర్యంలో పరిశీలన చేపట్టారు. ఇంటర్నల్ మార్కులు 20 విద్యార్థులకు ఆయా పాఠశాలలు ఉపాధ్యాయులు మార్కులు ఎలా వేశారని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. విద్యార్థుల రైటింగ్, రికార్డుల నిర్వహణ. స్లిప్ టెస్ట్‌లో విద్యార్థులకు వచ్చిన మార్కులు ఇతరత్రా అంశాలను పరిగణలోకి తీసుకుని వేసిన ఇంటర్నల్ మార్కులు వాస్తవమేనా అనే విషయాలను ప్రత్యేక బృందాలు పరిశీలించారు.

## బాలాజీ మృతికి న్యాయం జరగలేదంటూ తాండవాసుల ఆగ్రహం



**మర్రిగూడ ఫిబ్రవరి 09ప్రభాతవా**

నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం వెంకేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకేపల్లి తాండకు చెందిన వాసులు శుక్రవారం మర్రిగూడ పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన జటావత్ బాలాజీ (35) మృతికి సంబంధించి తమకు ఇప్పటివరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత సృష్టించారు. నష్ట పరిష్కారం ఇవ్వాలంటూ డిమాండ్ బాలాజీ మృతికి కారణమైన నిందితుడు జటావత్ హాథిరామ్ నుంచి బాధిత కుటుంబానికి తగిన నష్ట పరిష్కారం అందజేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా అనాథలైన బాలాజీ పిల్లలకు వెంటనే న్యాయం చేకూర్చాలని కోరారు. పోలీసు వాహనాన్ని అడ్డుకొని రాకపోకలకు అంతరాయం ఆందోళనలో భాగంగా గ్రామస్తులు పోలీసుల వాహనాన్ని అడ్డుకోవడంతో పాటు కొన్ని గంటలపాటు వాహనాల రాకపోకలను నిలిపివేశారు. పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారని ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం పూర్తి చేసిన అనంతరం బాలాజీ మృతదేహాన్ని బాధిత కుటుంబానికి అప్పగించి, ఆత్మహత్యకు కారణమైన జటావత్ హాథిరామ్‌ను మొదటి ముద్దాయిగా కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పోలీసులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

## శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం జాతర పత్రిక ఆవిష్కరణ



**మర్రిగూడ /గట్టుప్పల్ ఫిబ్రవరి 09 ప్రభాతవా**

గట్టుప్పల్ మండల కేంద్రంలోని ఉప్పల గట్టు పైన వెలసిన శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ పార్వతి పరమేశ్వరుల 12వ (ద్వాదశ) లీలా కళ్యాణ మహోత్సవం సందర్భంగా జాతర పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం శ్రీ పురాణ శివానందం అయ్యాగారు, శ్రీ పురాణ మఠం విద్యాసాగర్ అయ్యాగారు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జెల్ల వెంకటేశం అధ్యక్షత వహించగా, జెల్ల కృష్ణయ్య, జెల్ల విష్ణుమూర్తి, జెల్ల మధుసూదన్, జెల్ల వాసుదేవులు, జెల్ల నగేష్, జెల్ల ప్రభాకర్, జెల్ల మురళి, రాపోలు వెంకటేశ్వరులు, రుద్రకార్తీక్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**అనంతగిరి ఫిబ్రవరి 09 ప్రభాత వార్త :**

ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో హరి సింగ్ అన్నారు. మండలంలోని పాలవరం గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. పని ప్రదేశంలో కూలీలకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. పని ప్రదేశాల్లో తాగునీరు తప్పకుండా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని, ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలని, కూలీల నమోదు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా నర్సరీ ల్లో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దొంగరి వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

## గట్టుప్పల్ మండలంలో పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్ని క



**మర్రిగూడ/గట్టుప్పల్, ఫిబ్రవరి 09 : ప్రభాతవా**

గట్టుప్పల్ మండలంలో మునుగోడు నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షుడు రెవ. పి. విజయప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ ఎన్నికల్లో చే. కాలేబ్ శ్రీనివాస్ ని నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బి. కృపదానం, కార్యదర్శిగా వి. జర్మీయా, సహాయకార్యదర్శిగా జీ. సాలమాన్, ట్రెజరర్‌గా కె. షాలేంరాజు ఎన్నికయ్యారు. సభ్యులుగా సింయోను, యాదయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది దైవజనులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్రం, దేశం, నాయకులు, అధికారుల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**మర్రిగూడ ఫిబ్రవరి 09ప్రభాతవా**

మర్రిగూడ మండలం సరంపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, నిర్వహణ తీరుపై అధికారులతో చర్చించారు. అంగన్వాడీలో చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి, వారికి అందుతున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని అంగన్వాడీ టీచర్‌కు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, సరంపేట సర్పంచ్ నక్క రాములమ్మ, కార్యదర్శి రాకేష్, సిడిపిఓ సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 12వ తారీకు నాడు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 9** సోమవారం రోజు నకిరేకల్ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంతో దేశ సార్వభౌమత్వానికి ప్రమాదం పొంచి ఉన్నది దేశంలోని వచ్చే వస్తువులపై సుంకాలను పూర్తిగా తొలగించడం ఈ దేశ కార్మికులకు రైతులకు వ్యవసాయ కార్మికులకు ప్రజల జీవితాలను విదేశీ కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి మోడీ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడు ఇదే కాకుండా కార్మికుల హక్కులను హరించిపోయే విధంగా నాలుగు నల్ల చట్టాలను అమల్లోకి తెచ్చినది మరియు రైతుల పైన విత్తన చట్టం కరెంట్ బిల్లు చట్టం అదే కాకుండా వ్యవసాయ కార్మికులకు కార్మికుల పైన ఉపాధి హామీ చట్టాన్ని అనేకమైన సవరణలు చేసినది ఈ



అన్నిటిని వ్యతిరేకిస్తూ ఈనెల 12వ తారీకు నాడు దేశవ్యాప్త సమ్మె మూడు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్నది ఈ సమ్మెను అన్ని గ్రామాలలో మండల కేంద్రాలలో కార్యక్రమాలు చేసి జయప్రదం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ నకిరేకల్ టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు ఆకుల భాస్కర్ బహు రోజు ఇందిరా ఉంటే పాక కృష్ణ చిన్నబోయిన నాగమణి ఎరుకల అంజయ్య కొప్పుల అంజయ్య బచ్చుపల్లి ప్రకాశరావు సాకుంట్ల నరసింహ జిల్లా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రాపౌట్ వల్ల తీవ్ర నష్టం

### డా.బెల్లి యాదయ్య ప్రధాన ఆచార్యులు

నకిరేకల్ .ప్రభాతవార్త. ఫిబ్రవరి 9



గ్రామీణ పేద మధ్య తరగతి విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు అడ్డంకులు

ఎదురైనా ఆత్మస్థైర్యంతో డిగ్రీ చదువును విజయవంతంగా పూర్తి చేయాలని, డ్రాపౌట్ గా మారితే జీవితంలో పైచదువుకు వెళ్లే అవకాశాన్ని, ఉన్నతోద్యోగాలను కొల్పోతారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. సోమవారం రోజు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ కార్యక్రమంలో భాగంగా ఐక్యూఏసి నిర్వహించిన ఖిడ్రాపౌట్ తగ్గింపుఖి సమావేశంలో విద్యార్థులనుద్దేశించి ప్రధానాచార్యులు మాట్లాడారు. డిగ్రీ మధ్యలో ఆపేయడం (డ్రాపౌట్) వల్ల విద్యార్థులు అనేక విధాలుగా నష్టపోతారని, ఈ నష్టాలు కేవలం ఆర్థికపరమైనవే కాకుండా, కుటుంబ, సామాజిక, మానసిక అంశాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని, కళాశాలకు క్రమం తప్పక హాజరై విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నతోద్యోగాలకు అర్హతను పొందాలని డా.బెల్లి యాదయ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎం.శ్రీనివాసాచారి సంధానకర్తగా వ్యవహరించగా వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, డా.శంకర్, నర్సింహాచారి, శివశంకర్, రవీందర్, ఉపేందర్ కార్యాలయ సిబ్బంది వెంకన్న కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే చిట్యాల పట్టణ సమగ్ర అభివృద్ధి

### : ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీతోనే చిట్యాల మున్సిపల్ సమగ్ర అభివృద్ధి చెందుతుంది ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల ముగింపు సమావేశంలో వార్డు లలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో కలసి ఆయన మాట్లాడుతూ చిట్యాల పట్టణ సమగ్ర అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధికి 15 కోట్ల నిధుల మంజూరు జీవో కాపీని చూపించారు. గత రెండేళ్లలో సీఎం సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నిరుపేదలకు కోటి రూపాయలకు పైగా అందజేసినట్లు ఆయన తెలిపారు. బతుకమ్మ కుంట అభివృద్ధికి రెండున్నర కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు, కనకదుర్గ దేవాలయ కళ్యాణమండపానికి



ఐదు లక్షల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. మురికి నీటిని నీటి శుద్ధి చేసే కార్యక్రమం కోసం 20 కోట్ల రూపాయల ప్రపోజల్ పెట్టినట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ అభ్యర్థుల విజయంతోనే ఉంటుందని అన్నారు. మున్సిపల్ ఎన్నికలను 12 వార్డుల గాను 12 వార్డులు గెలవబోతున్నామని చెప్పారు.




## ముగిసిన ప్రచార పర్వం, పోటాపోటీగా ప్రచారం నిర్వహించిన నాయకులు

**చిట్యాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** మున్సిపల్ ఎన్నికలలో ప్రచార పర్వం ముగిసింది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే వేముల వీరేశం నాయకులను కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ సమన్వయం చేసుకుంటూ ప్రతి వార్డులో ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థుల ప్రచారాన్ని కొనసాగించారు. వాటిల్లో జరుగుతున్న ప్రచార శనిని గమనిస్తూ అభ్యర్థులకు సూచనలు ఇస్తూ నాయకులకు ఆదేశాలు జారీ చేస్తూ అభ్యర్థులను ముందంజలో ఉంచడానికి, ఎత్తులకు పై ఎత్తు వేస్తూ, కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, తీసుకువచ్చే అభివృద్ధిని ప్రజల చెబుతూ ఓటును అడిగారు. మంత్రి సీతక్క ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నది. ఇక టిఆర్ఎస్ నుండి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్ని తానై ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. గతంలో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మున్సిపాలిటీని చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఓటును అడిగారు.

## ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం

డిండి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త,



గంగ భవాని దేవాలయం డిండి లో సోమవారం శివపార్వతి ముదిరాజ్ సంఘం ఆధ్వరంలో ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా గాజుల రామయ్య, ఉపాధ్యక్షులుగా నూకం చంద్రయ్య, మందుల సైదులు, కార్యదర్శిగా తవిటి సుధాకర్, సహాయ కార్యదర్శులుగా నూకం శ్రీను, గాజుల ఆంజనేయులు, కోశాధికారిగా పోలం మల్లేష్, ఆడిటర్స్ గా పోలం లక్ష్మణ్, పుట్ట తిరుపతయ్య ఎన్నికయ్యారు. అదేవిధంగా సలహాదారులుగా గుడి రాములు, బతిక పర్వతాలు, పోలం ఈశ్వరయ్య, తవిటి సైదులు, నూకం పెద్ద సాయిలు, కటికర్ల లింగమయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల పక్షాన నిలబడి బి ఆర్ ఎస్ ప్రశ్నిస్తుంది

### : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** ప్రజల పక్షాన నిలబడి బిఆర్ఎస్ ప్రశ్నిస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం చిట్యాల లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో, 6 గ్యారెంటీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎండ కట్టామని అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలో కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధి పనులు ప్రజల ముందు ఉన్నాయని, మేము మంజూరు చేసిన పనులకు శంకుస్థాపన చేయడం మినహా వారు తెచ్చినది సున్నా అని విమర్శించారు. ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని ప్రజలకు కోరారు. అభివృద్ధి విషయాలు మాట్లాడలేక వ్యక్తిగత జీవితాలపై దూషణకు దిగుతున్నారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నిక లలో పోటీ చేసిన అభ్యర్థులతో పాటు పలువురు ఈ సమావేశంలో ఉన్నారు.

## తమకు తాము ఓటు వేసుకోలేకపోతున్న అభ్యర్థులు

**చిట్యాల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో విచిత్రమైన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. పలు వార్డులలో ప్రధాన పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు తమకు తాము ఓటు వేసుకోలేకపోతున్నారు. రిజర్వేషన్లు, బలాబాల సమీకరణ ఆధారంగా, తమ ఓటు హక్కు ఉన్న వార్డులో కాకుండా ఇతర వార్డులలో పోటీ చేస్తున్నారు. ఒకటో వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న జిట్ట నగేష్ చిట్యాల 12వ వార్డు ఓటు హక్కు ఉండగా రిజర్వేషన్ల నేపథ్యంలో మున్సిపాలిటీలోని ఒకటో వార్డు నుండి పోటీలో ఉన్నారు. రెండో వార్డ్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్ ఐదవ వార్డులో ఓటు హక్కు కలిగి ఉండగా రెండో వార్డులో పోటీలో దిగారు. మూడో వార్డు రిజర్వేషన్ సమీకరణలో భాగంగా పదో వార్డుకు చెందిన శేపూరి జయమ్మ రవీందర్ మూడో వార్డు నందు పోటీలో ఉన్నారు. రిజర్వేషన్లలో భాగంగా రెండవ వార్డ్ కి చెందిన కోనేటి ఎల్లయ్య నాలుగో వార్డ్ లో పోటీ చేయుచున్నాడు. ఆరో వార్డులో పోటీ చేస్తున్న జడల సంతోషి ఆది మల్లయ్య ఐదో వారు కు చెందిన ఓటరు. 12వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ లో ఉన్న పందిరి గీతా రమేష్ వారికి మూడో వార్డులో ఓటు హక్కు కలిగి ఉన్నది. అదే వార్డు లో బిఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న మెండే సుజాత సైదులు కూడా మూడో వార్డులో ఓటు హక్కు కలిగి ఉన్నారు. దీంతో వీరంతా పోటీలో ఉన్న తమ ఓటును తమకు వేసుకోలేకపోతున్నారు.

## ఫోటోగ్రాఫర్ వాహనానికి ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్

**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 9** సోమవారం రోజు నకిరేకల్ మెయిన్ సెంటర్లో నకిరేకల్ మున్సిపాలిటీకి చెందిన ఫోటోగ్రాఫర్స్ అందరూ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న కెమెరా మరియు ఫోటోగ్రఫీ ఎక్స్పో ఎగ్జిబిషన్ వద్దకు మెలకువలు నేర్చుకొనుటకు బయలుదేరుతున్న వాహనానికి జెండా ఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ వారు మాట్లాడుతూ అందరికీ ఈ ప్రయాణంలో శుభం కలగాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉషారాణి కృష్ణమూర్తి మరియు కౌన్సిలర్లు పోతుల సునిత రవీందర్ , మట్టిపల్లి కవిత వీరేందర్ , గడ్డం లక్ష్మీనరసింహ స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి మరియు మన మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఫోటోగ్రాఫర్స్ అందరూ పాల్గొనడం జరిగింది.



## లేబర్ కోడ్స్ కార్మికుల మెడకు ఉరితాళ్ళు

**12న జరిగే సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలి**

**:సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**

రామన్నపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవా

కార్మికుల మెడలకు ఉరితాడులా మారిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ఈ నెల 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక లోకమంతా పాల్గొని జయప్రదం చేయాలని సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. సమ్మె జయప్రదం కోరుతూ సి.ఐ.టి.యు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తక్కువ వేతనంతో ఎక్కువ పని చేయించుకుని వారానికి 72 గంటల పనిని ముందుకు తీసుకొస్తూ కార్మికుల హక్కులు అణిచివేయబడుతున్నాయన్నారు. కార్మికులు హక్కుల పరిరక్షణ కోసం యాజమాన్యాల వేధింపులను అరికట్టడం కోసం యూనియన్ గా ఏర్పడే పరిస్థితి లేకుండా నూతన లేబర్ కోడ్స్ ఉన్నాయని,కార్మికుల హక్కుల్ని కాలరాస్తూ కార్పొరేట్లకు ఎర్ర తి వాచీ పరిచే




విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నియంతృత్వ పోకడపై సంఘటిత ,అసంఘటిత కార్మికులు మిలితమై పోరాటానికి సన్నద్ధం కావాలని అన్నారు. అన్ని రంగాల కార్మికులు 12న జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల బిక్షం, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షుడు పల్లె సత్యం,జినుక లింగయ్య,గోగు మహేష్, చిత్ర కంటి శోభ, పుట్టల నాగరాజు,నల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 10 ఏళ్ల తర్వాత ఒక్క చోటికి పూర్వ విద్యార్థులు

బీబీనగర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

20152016 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన జరిగింది. మండలంలో ని కొండమడుగు గ్రామ సమీపంలో తీన్మార్ బకెట్ హాల్ లో మోడల్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు 10 ఏళ్ల తర్వాత జరిగిన ఆత్మీయ సమ్మేళనం లో కలుసుకున్న విద్యార్థులు పాఠశాల నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఆ పాఠశాలలో చదివిన విద్యార్థులు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా కలుసుకున్న వేళ ఒక్కసారిగా తమ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు 10 సంవత్స రాల వెనక్కి వెళ్లిపోయారు. పాత స్నేహితులు అందరూ ఒక్కసారిగా కలవడంతో తమ ఆనందాలకు అవధులు లేకుండా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు తమకు విద్య నేర్పిన గురువులను గుర్తించుకొని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి



ఎదిగినప్పుడే తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందన్నారు. నాటి రోజులను గుర్తు చేసుకుని ఓల్డ్ ఈజ్ గోల్డ్ అనే మాట మరొకసారి నిరూపితమైందని కొనియాడారు. ఉపాధ్యాయులను ఘనంగా శాలువులతో సన్మానించి జ్ఞాపికలను అందజేసి ఉపాధ్యాయుల ఆశీర్వాదం తీసుకున్నారు. అధ్యాపకుల ప్రసంగాలతో భావోద్వేగంగా సాగిన ఈ కార్యక్రమం విద్యార్థుల సందడి, డాన్సులతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, పాండు, జయంతి, సంగీత, అగ్నిష్, ప్రజ్ఞ, పద్మావతి, మహేశ్వరి, శైలజ, విద్యార్థులు సంకూరి సాయిరాం, జాన్సన్, శివ దీపక్, ఉదయ్ చారి, అభిషేక్, శ్రావణి, జోష్ణ, వైష్ణవి, రక్షి త, అనుజా, లావణ్య, అఖిల, మనిషా, తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలి

రామన్నపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థులు (ప్రీమెట్రిక్) విద్యార్థుల స్కాలర్‌షిప్ లకు దరఖాస్తులు చేసుకోవాలని రామన్నపేట సహాయ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి రెమిడాల బిక్షం తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 5 నుంచి 10 వరకు చదువుతున్న ఎస్సీ విద్యార్థులు 202627 స్కాలర్‌షిప్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయించాలని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల హెచ్ఎంలను వారు కోరినట్లు తెలిపారు.వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలని ఆయన పేర్కొన్నారు.

## మిషన్ భగీరథ జిల్లా అధికారికి వినతి పత్రం

ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 9 ప్రభాత వార్త. .



అందజేసిన సర్పంచ్ ఆత్మకూరు మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి డబుల్ సీసీ రోడ్డు పనులలో భాగంగా రోడ్డుకి అడ్డంగా ఉన్నటువంటి మిషన్ భగీరథ ఎయిర్ వాల్స్ తొలగించి పక్కకు అమర్చాలని కోరుతూ ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్ మిషన్ భగీరథ నిని కరుణాకర్, గారిని జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేసి పనులు వీలైనంత తొందరలో పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ తిని సుమిత్,కోరే మధు పాల్గొన్నారు


# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వసన్నద్ధం

**సిబ్బందికి విస్తృత శిక్షణ ,నిబంధనలపై ప్రత్యేక దృష్టిబాధ్యతాయుతంగా,**

**పారదర్శకంగా కౌంటింగ్ జరగాలి అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

జిల్లాలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిస్థాయిలో నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి సోమవారం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాలులో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొని సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. కౌంటింగ్ విధులు అత్యంత కీలకమైనవని, ఎన్నికల ఫలితాలపై ప్రజల్లో విశ్వాసం నెలకొనాలంటే ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా వ్యవహరించాల్సి న అవసరం ఉందన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఎలాంటి నిరక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు కౌంటింగ్ ప్రొసీజర్‌ను పూర్తిగా అవగాహన చేసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం నుంచి ఫలితాల ఖరారు వరకు ప్రతి దశ స్పష్టమైన విధానాలతో సాగాలని తెలిపారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నిర్ణీత విధానాలను తప్పనిసరిగా పాటిస్తూ ఓట్ల లెక్కింపు జరగాలని ఆదేశించారు.బ్యాలెట్ పత్రాల పరిశీలన, చెల్లుబాటు



అయ్యే ఓట్లు, చెల్లని ఓట్ల గుర్తింపు, బ్యాలెట్ పేపర్లను ఏజెంట్లకు చూపిస్తూ లెక్కింపు, రౌండ్ వారీగా ఫలితాల నమోదు, ఫారమ్‌లను సక్రమంగా నింపడం వంటి అంశాలపై సిబ్బందికి ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు. ఎలాంటి చిన్న పొరపాటు కూడా వివాదాలకు దారి తీసే అవకాశం ఉన్నందున అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని హెచ్చరించారు.జిల్లాలో కౌంటింగ్ కేంద్రాల్లో భద్రత, సౌకర్యాల పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అధికారులు తెలిపారు. కౌంటింగ్ రోజు సిబ్బంది సమయపాలన పాటిస్తూ పూర్తి స్థాయిలో విధులకు హాజరుకావాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణా రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి, కౌంటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణ కుటుంబాన్ని పరామర్శించిన జానా దంపతులు

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 9:

అనుముల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్ కుటుంబాన్ని సోమవారం మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సుమతి దంపతులు పరామర్శించారు. ఇటీవల నారాయణ తల్లి బాలమ్మ మృతిచెందగా మోకాల శస్త్ర చికిత్స చేసుకున్న కారణంగా జానారెడ్డి రాలేకపోవడంతో ఈరోజు పరామర్శించారు. వారి వెంట కాకునూరి చిన్న నారాయణ, నందికొండ రామేశ్వరీ, మాల అరుణా సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఈదయ్య, భరత్ కుమార్, రవికుమార్ తదితరులు ఉన్నారు.

# ఆడబిడ్డల ఖిబతుకమ్మ స్థలానికి కబ్జా సెగ

భీమదేవరపల్లి: ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త )

మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ చేసిన స్థలంలోనే అక్రమ రిజిస్ట్రేషన్‌హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు రంగయ్యపల్లి సర్పంచ్ మండల రజిత,గ్రామస్తుల భారీ వినతిప్రభుత్వాలు, దాతలు గ్రామాభివృద్ధి కోసం అడుగులు వేస్తుంటే, కొందరు స్వార్థపరులు అక్రమ మార్గాల్లో సామాజిక ఆస్తులను కాజేస్తున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామంలో ఒక గ్రామవాసి ఉదారతతో ఇచ్చిన బతుకమ్మ ఆట స్థలంపై కబ్జాకోరుల కన్ను పడింది. తప్పుడు పత్రాలతో రెవెన్యూ అధికారులను బురిడీ కొట్టించి, గ్రామస్తులందరి ఉమ్మడి కల అయిన బతుకమ్మ స్థలాన్ని అక్రమంగా పట్టా చేయించుకున్న వైనం ఇప్పుడు జిల్లావ్యాప్తంగా కలకలం రేపుతోంది.ఉదారతను అడ్డుకుంటున్న అక్రమార్జగ్రామంలోని ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి సరైన స్థలం లేక పడుతున్న ఇబ్బందులను గమనించిన అదే గ్రామానికి చెందిన శ్రీ లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి, ఒక గొప్ప సంకల్పం తీసుకున్నారు. తన సొంత ఖర్చుతో వంగర గ్రామ గౌడ సంఘం వద్ద ఉన్న సర్వే నంబర్ 177/ది పరిధిలోని 30 లక్షల రూపాయల విలువైన 30 గుంటల భూమిని సేకరించారు. ఆ స్థలాన్ని మోడల్ బతుకమ్మ ఘాట్‌గా అభివృద్ధి చేసి గ్రామ పంచాయతీకి అప్పగిస్తానని గ్రామస్తుల సాక్షి గా హామీ ఇచ్చారు. దాత చొరవను గుర్తించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు కూడా స్వయంగా రంగయ్యపల్లికి విచ్చేసి ఆ స్థలంలో భూమి పూజ నిర్వహించి, తన వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.అధికారుల కళ్లుగప్పి.. అక్రమ పట్టా!ఇంతటి పవిత్రమైన ఆశయంతో సాగుతున్న ఈ ప్రక్రియలో గ్రామవాసి ఎల్లబోయిన రంగయ్య (తండ్రి: కొమురయ్య) ప్రవేశించాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సదరు సర్వే నంబర్ 177/ది భూమికి సంబంధించి తప్పుడు ధృవపత్రాలు సృష్టించి, రెవెన్యూ రికార్డుల్లో తన పేరును అక్రమంగా చేర్చుకున్నట్లు సమాచారం. ఈ భూమిపై తనకు ఎలాంటి హక్కు లేకపోయినా, అధికారుల అండదండలతో లేదా వారిని తప్పుదోవ పట్టించి పట్టా చేయించుకోవడమే కాకుండా.. ప్రభుత్వం ఇచ్చే రైతుబంధు, రుణమాఫీ వంటి ఫలాలను కూడా చట్టవిరుద్ధంగా పొందుతూ ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్నాడని గ్రామ పంచాయతీ ప్రతినిధులు మండిపడుతున్నారు.

## ఓటర్ మహాశయా.... తీర్పు నీదే

**ముగిసిన ప్రచార హోరు.....మూగ బోయిన మైక్ లు**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరు సోమవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. అధికార ప్రతిపక్ష పార్టీల ప్రచార పాటలతో వారం రోజులపాటు తెల్లవారు జామునే పట్టణ వాసులను తట్టిలేపిన మైక్ లు మూగ పడ్డాయి. పట్టణంలోని 48 వార్డులలో తమ తమ గెలుపు కోరుతూ పార్టీల వారీగా అభ్యర్థులు నాయకులు కార్యకర్తలు గడప గడపకి తిరిగి విస్తృత ప్రచారాలు చేశారు. కుల వర్గ మత ప్రాతిపదికన ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తమ వంతు ప్రయత్నం చేసి... ఇక గెలుపు భారం ఓటర్ మహాశయునికి వదిలేశారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఓటింగ్ ప్రక్రియకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేశారు.

## పాఠశాల గ్రంథాలయానికి కథల పుస్తకాలు అందజేత

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలు ఉచితంగా అందజేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు ధీరావత్ భాషానాయక్ అన్నారు. సోమవారం ప్రముఖ రచయిత, ఆంగ్ల ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి పాఠశాలకు వచ్చి తాను రాసిన బంతిపూలు, బహుమతి, మొలకలు, మాలిమివంటి పిల్లల కథల పుస్తకాలతో పాటు ఊగుతున్న ఉయ్యాల బాల గేయాల పుస్తకాలను ఉచితం గా అందజేశారు. ఈ సందర్భంగా భాష నాయక్ మాట్లాడుతూ పాఠశాలల్లో గ్రంథాలయాలను సరైన పద్ధతిలో పుస్తకాలను చదవడం ద్వారా విద్యార్థులలో పఠనాశక్తి పెరగడమే కాకుండా లోకజ్ఞానం వస్తుందన్నారు. రచయిత బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కథల పుస్తకాలు చదివించడం వల్ల విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరగడమే కాకుండా, నైతిక విలువలు, సమయస్ఫూర్తి, సృజనాత్మకమైన భావాలు ఏర్పడతాయన్నారు. పుస్తక పఠనంతో పిల్లలలో మానసిక వికాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, లక్ష్మీ ్మనారాయణ, ఆదిలక్ష్మి ్మ, సిబ్బంది భూలక్ష్మి ్మ, వాసు, మాదారమ్మ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువుపల్లి చెరువుపై అధికారుల సర్వే

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 09ప్రభాతవార్త**



చెరువుపల్లి గ్రామ శివారు గార్ల చెరువులో,ఆక్రమ రిజిస్ట్రేషన్లపై వచ్చిన కథనాలపై తహసీల్దార్,సరోజ పావని,సాగునీటి శాఖ ఏఈ పాండు,రెవిన్యూ పరిశీలకుడు ఆర్ ఐ శ్యాం జీపీఓ, భూసర్వేయర్ లు సంయుక్తంగా స్థల పరిశీలన చేశారు. 507 సర్వేలో చెరువు శిఖం భూమి విస్తీర్ణం 252.05 గుంటలు, 447 బంచరాయి భూమి 97.07 గుంటలుగా నిర్ధారించారు. చెరువు శిఖం భూమిలో ఎలాంటి ఆక్రమ రిజిస్ట్రేషన్లు లేవని,447 బంచరాయి భూమిలో అధిక భాగం నీటితో మునిగి ఉందని, ఇరిగేషన్ అధికారులతో కలిసి వేసవిలో నీటి పరిమాణం తగ్గాకా మరోసారి సర్వే నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడిస్తామని,రెవిన్యూ అధికారులు వెల్లడించారు.

## పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**గుండాల (మోత్కూర్,)ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**



ఎన్నికల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకూ ఆస్కారం లేకుండా అధికారులు అత్యంత జాగ్రత్తతో విధులు నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు ఆదేశించారు. సోమవారం మోత్కూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పంపిణీ కేంద్రాల్లో క్రమశిక్షణతో కూడిన వాతావరణం ఉండాలని, సమయపాలనను కచ్చితంగా పాటిస్తూ పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి ఎలాంటి గందరగోళం లేకుండా చేరవేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణే ప్రతి అధికారికి ప్రధాన లక్ష ్యంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంపిణీ కౌంటర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బందికి కేటాయించిన విధులపై ఆరా తీస్తూ అవసరమైన సూచనలు చేశారు. ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బంది కూడా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సహాయ అధికారి, మున్సిపల్ కమిషనర్ కే. సతీష్ కుమార్, మున్సిపల్ ప్రత్యేక అధికారి సురేష్, ఆర్వో, ఎంఆర్వో లజ్యోతి, ఎంపీడీవో బాలాజీ, ఎంపీఓ జనార్దన్ రెడ్డి, పీఆర్డీఈ మంగులాల్‌తో పాటు ఇతర ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

## రాత్రివేళ ఆలయాలే టార్గెట్

**చివరకు జైలే గమ్యం**



భువనగిరి రూరల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త): జిల్లా పరిధిలో ఇటీవల గ్రామ శివార్లలోని దేవాలయాలను లక్ష ్యంగా చేసుకుని వరుసగా దొంగతనాలు చోటు చేసుకుంటున్న సంఘటనలకు భువనగిరి రూరల్ పోలీసులు చెక్ పెట్టారు. రాత్రి వేళల్లో ఆలయాల్లోకి చొరబడి హుండీలు, విగ్రహాల వద్ద ఉన్న విలువైన వస్తువులను దోచుకుంటూ గ్రామ ప్రజల్లో భయాందోళనలకు కారణమైన ఇద్దరు నిందితులను సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.డీఎస్పీ రవీందర్ వివరాలను వెల్లడించారు. సిద్దిపేట పట్టణ కేంద్రానికి చెందిన బోదాసు యాదగిరి, కొమిరే శ్రీను అనే ఇద్దరు వ్యక్తులు గత కొద్ది రోజులుగా భువనగిరి మండలంతో పాటు సమీప గ్రామాల్లోని దేవాలయాలను లక్ష ్యంగా చేసుకుని రాత్రిపూట దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. దొంగతనాలపై వరుస ఫిర్యాదులు అందడంతో సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలు, ప్రధాన రహదారుల వద్ద ఉన్న నిఘా కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అనుమానాస్పద కదలికల ఆధారంగా నిందితులను గుర్తించారు. పక్కా సమాచారంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, తామే వివిధ గ్రామాల్లో ఆలయ దొంగతనాలకు పాల్పడినట్లు నేరాన్ని అంగీకరించినట్లు డీఎస్పీ తెలిపారు.నిందితుల వద్ద నుంచి దొంగతనానికి ఉపయోగించిన పరికరాలు, కొంతమేర ఆలయాల నుంచి అపహరించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసిన అనంతరం సోమవారం వారిని కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్, రూరల్ ఎస్‌హెచ్‌ఓ అనిల్ కుమార్‌తో పాటు ప్రత్యేక బృందంలో పాల్గొన్న పోలీసు సిబ్బందిని అభినందించారు. గ్రామాల పరిధిలోని ఆలయ కమిటీలతో సమన్వయం చేసుకుని రాత్రివేళ భద్రతను మరింత పటిష్టం చేయాలని, సీసీ కెమెరాలు, లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## మృతదేహం సమాచారం తెలపండి.

**త్రిపురారం, ఫిబ్రవరి 9. ప్రభాతవార్త:.**

నిడమనూరు మండలం ముకుందాపురం గ్రామ శివారులో గల సాగర్ ఎడమ కాలువ లోకారు గల్లంతైన ఘటనలో మృతి చెందిన తల్లం పుల్లయ్య మృతదేహంఆచూకి తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు. వారు సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 7న ప్రమాదవశాత్తు కాలువలో కారు గల్లంతైన ఘటనలో మృతిచెందిన భార్య భర్తలు తల్లం పుల్లయ్య తల్లంపద్మల మృతదేహాల కొరకు ఎన్ ఆర్ డి ఎఫ్ సిబ్బంది సహాయం చర్యలు చేపట్టి కారు తో సహ పద్మమృతదేహాన్ని వెలికితీయగా పుల్లయ్య మృతదేహం లభ్యం కాకపోవడంతో మీ పరిధిలోని ఎడమ కాలువ లేదా ఏదైనా మేజర్ కాల్వ పరిధిలో ఏదైనా మృతదేహం లభ్యమైతే తమకు సమాచారం ఇవ్వాలని నిడమ నూరు ఎస్ ఐ, 8712670195, హాలియా సీఐ8712670152 కు సమాచారం ఇవ్వాలన్నారు.




## తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం

**.. 50వేల నగదు, బైక్ చోరీ**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**



తాళం వేసి ఉన్న ఇంట్లోకి దొంగలు చొరబడి రూ. 50 వేల నగదు ఓ బైక్ ని ఎత్తుకెళ్లారు. మిర్యాలగూడ టూ టౌన్ సీఐ సోమ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం... జవ్వాజి కృష్ణమూర్తి ఎల్ ఐ సీ ఏజెంట్ గా పనిచేస్తూ శాంతినగర్ కాలనీలో కుటుంబంతో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ఆదివారం రాత్రి భోజనం చేసిన అనంతరం భార్యతో కలిసి అద్దె ఇంటికి సమీపంలో ఉన్న సొంత ఇంట్లో నిద్రించేందుకు వెళ్ళారు. సోమవారం తెల్లవారు జామున అద్దెఇంటికి వచ్చే సరికి ఇంటి తాళం తెరచి ఉండడంతో పాటు ఇంట్లో వస్తువులన్ని చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువా తెరిచిన దొంగలకు అందులో ఏమి దొరక్క పోవడంతో ప్యాంటు జేబులో ఉన్న రూ. 50 వేల నగదుతో పాటు పార్క్ చేసి ఉన్న బైక్ ని ఎత్తుకెళ్లారని, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సోమ నర్సయ్య లు తెలిపారు.

## క్రికెట్ క్రీడోత్సవాల్లో గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రధానోత్సవం

**ఆత్మకూర్ యం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త.**



ఆత్మకూర్ ఎం మండలంలో ఇటీవల నిర్వహించిన క్రికెట్ జిల్లా స్థాయిలో ముగిసిన సందర్భంగా గెలుపొందిన క్రీడాజట్లకు బహుమతులు ప్రధానం చేశారు ప్రథమ బహుమతి కోడెల యూత్ ఫ్రెండ్స్ ద్వితీయ బహుమతి మోత్కూరు యూత్ ఫ్రెండ్స్ తృతీయ బహుమతి తుక్కాపూర్ ఫ్రెండ్స్ యూత్ కు సీల్డ్ తోపారితోషికం అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంధం ముత్తమ్మ ఉప సర్పంచ్ రమేష్ వార్డు సభ్యులు లక్ష ్మమ్మ నాగమణి పాండు అంజయ్య ధనలక్ష్మి ్మ నరసింహ మహేష్ మాజీ సర్పంచ్ ఉప్పలయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి తిరుమలేష్ సిపిఎం నాయకుడు వేముల భిక్షం తదితరులు పాల్గొన్నారు

## సంఘ బంధం భవన నిర్మాణానికి శంకుస్థాపన

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 09ప్రభాతవార్త**

మహిళలు,స్వయం కృషితో, ఆర్థికంగా ఎదగాలని, మాహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలన్న లక్ష ్యం తో, ప్రభుత్వం మహిళకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం ఎనలేనిదని, గ్రామ స్థాయిలో వారికి కార్యాలయం ఆవశ్యకతను గుర్తించి సంఘ బంధం భవన నిర్మాణాలకు నిధులను అందచేస్తుందని, సోమవారం ఇందుగుల గ్రామంలో, 10 లక్షల ఎన్ఆర్ జీఎస్ నిధులతో సంఘ బంధం భవన నిర్మాణానికి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ నరేష్ రెడ్డి, నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, గుడిపాటి శ్రీనివాస్ చేతన్, తిరుమల్ తదితరులున్నారు.

# మున్సిపాలిటీలలో అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త:** రాష్ట్రంలో మున్సిపాలిటీ లలో అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమ ని రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో చివరి రోజయిన సోమవారం హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో 5,6 వార్డులతో పాటు పలు వార్డులో ఆయన విస్తృత పాదయాత్ర చేసి కాంగ్రెస్, మిత్రపక్ష కమ్యూ నిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలతో దేశంలోనే అభివృద్ధికి రోల్ మోడల్ గా తెలంగాణను అభివృద్ధి చేస్తున్న ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని చూసి ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. హుజూర్ గర్ పట్టణంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు కల్పించే దిశలో భాగంగా త్వరలో అర్హులైన పేదలందరికీ 2160 ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందజేస్తామన్నారు. హుజూర్ నగర్ పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాల న్నారు. గెలిపించడం మీ వంతు అభివృద్ధి చేయడం నా వంతు అని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు మన్సూర్ అలీ 5, 6 వార్డు ల అభ్యర్థులు ఎరగాని సుష్మ, శీలం నాగమణి, శీలం శ్రీను కాంగ్రెస్ సిపిఎం పార్టీ నాయకులు బూత్ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట బందో బస్తు

సి ఐ చరమందరాజు



**హుజూర్ నగర్ క్రైమ్ , ఫిబ్రవరి ౦౯, ప్రభాతవార్త:** హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు సజావుగా జరపటానికి పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేసినట్లు సి ఐ చరమందరాజు తెలిపారు. సోమవారం మీడియా కు తెలిపిన ప్రకారం రెండు మున్సిపాలిటీలలో ఉన్న86 పోలింగ్ స్టేషన్ లలో 10 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లు గుర్తించినట్లు చెప్పారు. ఆయా బూతుల్లో సిసి కెమెరా లను ఏర్పాటు చేసి జిల్లా లోని కంట్రోల్ రూమ్ కి అనుసందానం చేసామని, జిల్లా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించటానికి ఒక అడిషనల్ ఎస్పీ , డిఎస్పీ , ఐదుగురు సిఐలు,14మంది ఎస్ ఐలు ,150 మంది పోలీసు సిబ్బంది, ఒక స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ తో ఐదు అంచల బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా 380 అనుమానితులను గుర్తించి వారిలో 190 మందిని ముందస్తుగానే బైండ్ ఓవర్ చేసినట్లు వివరించారు. రెండు మున్సిపాలిటీ ల పరిదిలో తుపాకి అనుమతి ఉన్న వ్యక్తుల వద్ద నుండి 18 గన్ లను స్వాదీనం చేసుకొని జిల్లా పోలీసు కేంద్రంలో డిపాజిట్ చేశామన్నారు . బెల్ట్ షాపులు నడుపుతున్న తొమ్మిది మంది పై కేసులు నమోదు చేసి వారి నుండి 29 వేల రూపాయల విలువ కలిగిన 32.8 లీటర్ ల మద్యం స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు . ప్రజలందరూ మున్సిపల్ ఎన్నికల లో పట్టణ ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేలా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

హుజుర్నగర్ లో మున్సిపాలిటీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.




**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 11న జరిగే హుజుర్నగర్ మున్సిపల్ ఎన్నికను సమర్థవంతంగా ప్రశాంతంగా నిర్వ హించేలా అన్ని చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఎన్నికల సిబ్బందిని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల సంబంధించి స్థానిక అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించి తగు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రా లలో పనిచేసే, ఎన్నికల సిబ్బంది కి మోలిక సదుపాయాలు కల్పించాలని, లైటింగ్, టాయి లెట్స్, త్రాగునీరు, భోజనం వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యంగా సిబ్బందిని, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు పోలింగ్ కేంద్రాలకు తరలించు టకు ఎస్కార్ట్ వాహనంతో వెళ్లాలని, బ్యాలెట్ బాక్స్ లు సరిగ్గా ఉన్నాయా లేవో తనిఖీ చేసి సిబ్బందికి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ బాధ్యులకు సూచించారు. హుజూర్ నగర్ పట్టణంలో ఎన్నిక జరిగే 27 వార్డులలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు సమకూర్చాలని కోరారు. అనంతరం స్థానిక జడ్.పి.హె చ్.ఎస్ హైస్కూల్ ను సందర్శిం చి విద్యార్థులకు నోట్ బుక్స్ అందించారు, విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ శ్రీనివాసు లు, జిల్లా ఎన్నికల సహాయ అధికారి కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాపోటీలలో ప్రతిభ కనబరిచి నమహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులు

నేరేడుచర్ల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



సీఎం కప్ నియోజకవర్గం క్రీడా పోటీల లో మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినిలు కబడ్డీ, ఖోఖో పోటీలలో ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించారు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ కడారి అనుకరణ, అసిస్టెంట్ ప్రిన్సిపల్ సుజాత, డిప్యూటీ వార్డెన్ హారిక, పి ఈ టి ప్రియదర్శినిలు అభినందించారు,అనంతరం ప్రిన్సిపల్ అనుకరణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించడం అభినందనీయమని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

## ఆశీర్వదించండి...అభివృద్ధి చేస్తా...

12వ వార్డు బిజెపి అభ్యర్థి కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్



**నేరేడు చర్ల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల లో వార్డు కౌన్సిలర్ గా తనను ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తానని 12వ వార్డు బిజెపి అభ్యర్థి కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ ఓటర్లను కోరారు, ఆయన మంగళవారం 12వ వార్డులో ఇంటింటా ప్రచారం చేశారు, వార్డులో నెలకొని ఉన్న అన్ని సమస్యలను పరిష్క రిస్తానని హామీ ఇచ్చారు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఓటర్లకు వివరిస్తూ అదేవిధంగా వార్డును కూడా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు, నేటి సాయంత్రంతో ప్రచారం ముగుస్తున్నందున ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఓటర్ ని కలుస్తూ ఓటు వేయమని అభ్యర్థించి ఓటర్ల ఆశీర్వాదం పొందారు, ఆయన వెంట బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు




## బెస్ట్ ఫెసిలిటేటర్ అవార్డు అందుకున్న వీరవెల్లి శ్రీలత

నేరేడుచర్ల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నారీ మణుల కోసం మహిళా సాధికారతని దృష్టిలో ఉంచుకొని నిర్వహించిననారీ ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ లో నేరేడుచర్ల చెందిన నారీ సెల్ రీజనల్ డైరెక్టర్ వీరవల్లి శ్రీలత బెస్ట్ ఫెసిలిటేటర్ గా ఎంపికై అవార్డును అందుకున్నారు, నారీసెల్ నేషనల్ అడ్వైజర్ నళిని , నారిసెల్ డైరెక్టర్ తబిత లఆధ్వర్యంలో 22 రోజులు ఆన్ లైన్ తరగతులుహైదరాబాద్ లో నికత్రియా హోటల్ లో రెండు రోజులు ఆఫ్ లైన్ తరగతులు నిర్వహించారు, 40 మంది మహిళా మణులుఆన్ లైన్ వివిధ రకాల నైపుణ్యాలను జ్ఞానాన్ని ఎంతోమంది నైపుణ్యమైన వ్యక్తులు పాల్గొన్నారు,40 మంది మహిళలు తమ జీవితంలో ముందుకు వెళ్ళటానికి ఆధునిక టెక్నాలజీ నేర్చుకుంటూ,సమాజంలో ఆర్థికంగా వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడటానికి ధైర్యాన్నిస్తూ ప్రోత్సహించడంలో భాగంగా ఫెసిలిటేటర్ బాధ్యతలు నిర్వహించారు, ఈ తరగతులలోనారీసెల్ రీజినల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలతకు బెస్ట్ ఫెసిలిటేటర్ అవార్డు ను జేవీ శ్రీరామ్ యాక్టర్ రూప లక్ష్మి చేతుల మీదుగా అందుకున్నారు, ఈ కార్యక్రమాంలో ఇంపాక్ట్ నా రీసెల్ నేషనల్ అడ్వైజర్ నళిని , నారీసెల్ డైరెక్టర్ తబితా దేవరపల్లి, యాక్టర్ అండ్ మోటివేషనల్ ట్రైనర్ ప్రదీప్ , గ విశ్వనాథ్ ,ఇంపాక్స్ ట్రైనింగ్ మమతా మారేపల్లి, నాగ గురునాథ శర్మ రచయిత అవధాని, హైకోర్టు ఎడ్వకేట్ అరుణ ,గీత భాస్కర్ , రూపా లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు

## రెయిన్ సిమెంట్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డులు

మేళ్ళచెరువు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



మండలములోని రామాపురం గ్రామపంచాయితీ పరిధిలోగల రెయిన్ సిమెంట్ పరిశ్రమ ఆవరణలో సోమవారం జరిగిన సమావేశంలో సీనియర్ జనరల్ మేనేజర్ ఆవుల సీతారామిరెడ్డి మాట్లాడుతూ గనుల పర్యావరణ, ఖనిజ సంరక్షణ రాష్ట్రస్థాయి ముగింపు వారోత్సవాల కార్యక్రమాలలో రెయిన్ సిమెంట్ పరిశ్రమకు రాష్ట్రస్థాయి రెండు ఉత్తమ అవార్డులను, బహు మతులను కంట్రోలర్ జనరల్ ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధికారి పంకజకులనేష్ట చేతుల మీదుగా అందు కోవటం పట్ల హర్షం వ్యక్తంచేసారు. పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగు లందరికి అభినందనలు తెలియజేసారు. ఈ సమావేశంలో మైన్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, డి.జి.యం. చెరుకువాడ వెంకటేశ్వరరావుతో పాటు అన్ని విభాగాల అధికారులు,ఉద్యోగులు,కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పెయింటర్ కుటుంబానికి బియ్యం అందజేత



**తుర్కపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన కోట రాజ మల్లేష్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి సిఐటియు పలుగుల మైసమ్మ పెయింటర్ యూనియన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, 5 కేజీల నూనె బయట కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు మేడిపల్లి రాజు ,ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కోశాధికారి సంతోష్ గౌడ్ ,వేల్పల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు

## నూతన సర్పంచ్ లు చెక్ పవర్ తో జర... జాగ్రత

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ పాలకవర్గంలో సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సంయుక్తంగా చెక్ పవర్ ఉంటుంది. గ్రామ పంచాయతీ అవసరాలు, అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయికి ఇద్దరి ఆమోదం తప్పనిసరి. అయితే, సంతకాల విషయం లో ఏర్పడే రాజకీయ విభేదాలు, నిర్లక్ష్యం, తప్పిదాలు కొన్నిసార్లు వారి పదవులకే ముప్పుగా మారే అవకాశాలు ఉంటాయి. తస్మాత్.. జాగ్ర! ఎందుకంటే ఇటీవల నేలకొండపల్లి మండలం లోని ఓ గ్రామ. పంచాయతీ సర్పంచ్ ఒకరు ఒక పత్రంలో సెక్రెటరీ సంతకం పెట్టాల్సిన చోట సర్పంచ్ సంతకం పెట్టి బ్యాంకుకు పంపిస్తే సదరు బ్యాంకు వారు రిజెక్ట్ చేసినట్టు మండలం లోని అధికార వర్గాల్లో విత్రుతంగా ప్రచారం జరగటం గమనార్హం. గ్రామ పంచాయతీ పాలకవర్గాలకు జిల్లా కలెక్టర్ కీలక అధికారాలు ఇచ్చారు. గ్రామాల్లో సర్పంచ్ చేపట్టే పనులకు ఉప సర్పంచ్ సంతకం ఇవ్వకపోతే నిధుల విడుదల నిలిచిపోతుంది. సర్పంచ్ పనులు, నిబంధనల ప్రకారమే ఉన్నప్పటికీ రాజకీయ కారణాలతో అభివృద్ధిని అడ్డుకున్నట్టు తేలితే ఉప సర్పంచ్ చెక్ పవర్ ను రద్దు చేయడమే కాకుండా పదవి నుంచి తొలగించే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉంటుంది. అలాగే, నిబంధనలు ఉల్లంఘిస్తే కూడా పదవి కోల్పోయే ప్రమాదం ఉంది. పంచాయతీ నిధులను వ్యక్తిగత అవసరాలకు వినియోగించినా, పనులు చేయకుండా బిల్లులు డ్రా చేసినా, అంచనాలకు మించి ఖర్చులు చూపించినా అవి నేరంగానే పరిగణిస్తారు. విచారణలో నిధుల దుర్వినియోగం నిర్ధారణైతే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం కలెక్టర్ సర్పంచ్, ఉప ఉపసర్పంచ్ లను పదవుల నుంచి తొలగించవచ్చు. అలాగే, సర్పంచ్, ఉప సర్పంచ్ సంతకాలను పరస్పరం నకిలీ చేసినా, అధికారులను మభ్యపెట్టి నిధులు పొందినా క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశం ఉంది. పదవి కోల్పోవడమే కాకుండా జైలు శిక్ష కూడా పడే పరిస్థితి ఉంటుంది. గ్రామసభ తీర్మానాలను అతిక్రమించి నిధులు వినియోగానికి చెక్కుల పై సంతకాలు చేయడం అధికార దుర్వినియోగంగా భావిస్తారు. సర్పంచ్, ఉప సర్పంచ్ లపై ఫిర్యాదులు అందినప్పుడు కలెక్టర్ విచారణకు ఆదేశిస్తారు. సరైన వివరణ ఇవ్వకపోయినా, లెక్కల్లో తేడాలు తేలినా చెక్ పవర్ రద్దు చేయడం, పదవుల నుంచి తొలగించే అధికారం కలెక్టర్ కు ఉన్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ లు పంచాయతీరాజ్ చట్టం పట్ల అవగాహన కలిగి ఉండటం ఎంతో మంచిదని అధికారులు చెప్పున్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు జర...జాగ్రత్త...!

## డివిజన్ స్థాయిలో సీఎం కప్ గెలుపొందిన నేలకొండపల్లి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

పాలేరు డివిజన్ స్థాయిలో నిర్వహించిన సీఎం కఫ్ పోటీలలో నేలకొండపల్లి మండలం విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం గా ఓవరాల్ చాంపియన్ షిప్ ను సొంతం చేసుకున్నారు. డివిజన్ స్థాయిలో నిర్వహించిన పోటీలలో నేలకొండపల్లి మండల జట్టు ప్రభంజనం సృష్టించారు. కబడ్డీ (బాలుర) బాలికలు, వాలీబాల్ బాలికల జట్టు ప్రథమ స్థానం సాధించారు. అథ్లెటిక్స్ లో 100 మీటర్లు, 400 మీటర్లు. దూరంలో ప్రథమ స్థానం. 1 కె.యం.,2 కె.యం, రెండో స్థానం సాధించారు. నేలకొండపల్లి మండల జట్టు ఓవరాల్ చాంపియన్ షిప్ ను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు మాట్లాడుతూ పాలేరు డివిజన్ స్థాయిలో నేలకొండపల్లి మండలంను ప్రథమ స్థానం లో నిలిపి, ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిఎం కు వినతి



**రాజాపేట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త.**

రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి జనగామ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సౌకర్యము కల్పించాలని కోరుతూ సోమవారం సర్పంచ్ బొడ్డు భాస్కర్ ఉపసర్పంచి రావి కొండల్ రెడ్డి లతోపాటు పలువురు జనగామ డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు భాస్కర్, ఉప సర్పంచ్ రావి కొండల్ రెడ్డి, రాగుల బాలయ్య, పెంటపర్తి రవీందర్ రెడ్డి, పాండవుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**తుర్కపల్లి ,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం దిష్టికుంభం , స్వామివారి కళ్యాణం అనంతరం సూర్యుని ఎదుర్కోలు, బలిహారం అగ్నిగుండం తొక్కుట ,ఎల్లమ్మకు పుట్ట కమ్ముట కార్యక్రమాలు నిర్వహించారు .మధ్యాహ్నం బండ్ల బోనాలు, సాయంత్రం పుట్ట బంగారం తెచ్చుట, రాత్రి మల్లన్న స్వామి చరిత్ర భాగవతం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని దాత వెంకటాపూర్ మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి నిర్వహించారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్టిఐ కమిషనర్.

శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గుండెబోయిన సాయి యాదవ్, సర్పంచ్ బానోతు బుల్లి వీరన్న నాయక్, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప,ఉపసర్పంచ్ హేమలత సాయి మల్లేష్, పూజారి శిగమూగే మల్లయ్య ,గుడి పంతులు బ్రహ్మయ్య, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు బాలు యాదవ్, శ్రీనివాస్, గుండెబోయిన మల్లేశం ,ఐలేష్, శివలింగం ,గుండెబోయిన భరత్, రాజు, డాక్టర్ బాలయ్య, కసిర బోయిన చంద్రయ్య, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నా అభిమాని గెలుపు కోసం వచ్చా.. సినీ హీరో సుమన్

**బొమ్మలరామారం (యాదగిరిగుట్ట) ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

నన్ను సినీ హీరోగా మూడు దశాబ్దాలుగా అభిమానిస్తున్న పెళ్లిమెళ్లి శ్రీధర్‌గౌడ్ భార్య లావణ్య ను ఏడవ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని హీరో సుమన్ కోరారు. సోమవారం లావణ్య శ్రీధర్ గెలుపు కోరుతూ కార్నర్ మీటింగ్ లో మాట్లాడారు. అనంతరం స్వామి వారిని హీరో సుమన్ దర్శించుకున్నారు. ఐలయ్య అనిత దంపతులు హీరో సుమన్ కు శ్రీ స్వామివారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. హీరో సుమన్ తో ఫోటోలు సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఎగబడ్డారు. ఈ కార్యక్రమంలో నిర్మాత హీరో జైహింద్ గౌడ్ తదితరులున్నారు.




## శ్రీ స్వామి వారి పాదాల చెంత రాజపేట చిన్నారి నాట్యం





**రాజాపేట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

రాజాపేట మండల కేంద్రానికి చెందిన గ్రామీణ వైద్యుడు సామల సురేష్ వాణి దంపతుల కూతురు అయిన చిన్నారి సామల రేణుశ్రీ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పాదాల చెంత పేరిణి నాట్యం చేసి భక్తుల ప్రశంసలు ఆలయ అధికారుల అభినందనలు అందుకున్నారు. శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా ఆదివారం యాదగిరిగుట్ట పైన కళావేదిక లో శ్రీ చంద్రకళ నిలయం పెరమండ్ల సంతోష్ మాస్టర్ ఆధ్వర్యంలో సామల రేణు శ్రీ నృత్యాన్ని ప్రదర్శించారు. అనంతరం ఆలయ ఈవో భవాని శంకర్ అభినందించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. చిన్నతనం నుండే రేణు శ్రీ పేరిణి నాట్యం లో ప్రత్యేక శిక్షణలు పొంది అనేకచోట్ల నాట్య ప్రదర్శన చేశారు. అనేక ప్రశంసా పత్రాలను బహుమతులను జ్ఞాపికలను అందుకున్నారు. గొప్ప వారి ఆశీర్వాదాలు పొందారు. తన గురువు శిక్షణ తల్లిదండ్రుల ప్రోత్సాహం తోనే నాట్యం నేర్చుకోవడంతోపాటు ప్రత్యేక గుర్తింపు పెద్దల ఆశీర్వాదం పొందుతున్నట్లు సామల రేణుశ్రీ చెప్పారు. రాజాపేట మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న రేణు శ్రీ చదువులోనూ, ఆటల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తుంది.

## కుష్టు వ్యాధి నివారణ కోసం కార్యక్రమం




**రాజాపేట ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

రాజపేట మండల వైద్యాధికారి మోజస్ అధ్యర్యంలో గాంధీజీ వర్ధంతిని పరిష్కరించుకొని సోమవారం కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమ బేగంపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. హేచ్. ఈ. ఓ. భీకునాయక్ విద్యార్థులకు కుష్టువ్యాధి అవగాహన కల్పించి సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలను నెరవేర్చాలని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ నోడల్ అధికారి అనిత, టీబి సూపర్ వైసర్ జ్యోతి సూపర్వైసర్లు ప్రేమలత, విజయలక్ష్మి, పాల్గొన్నవారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, పాఠశాల సిబ్బంది, ఏఎన్ఎం దయమని ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## అంగన్వాడి కి సిలిండర్, పొయ్యి బాహూకరణ

**రాజాపేట ఫిబ్రవరి 9 ప్రభాతవా**



రాజాపేట మండలం మొల్లగూడెం గ్రామంలోని అంగన్వాడి స్కూల్ కు సర్పంచ్ జెన్నపల్లి బాలరాజు రెడ్డి తన తండ్రి జన్నపల్లి లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం సోమవారం సిలిండర్, పొయ్యిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ శ్రీకాంత్, చైర్మన్ రెడ్డబోయిన పోచమ్మ, పంచాయతీ కార్యదర్శి చక్రధరి, రవీందర్ రెడ్డి గ్రామ పెద్దలు ఉన్నారు. సర్పంచి జెన్నపల్లి బాలరాజు రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు.

## సమ భావన సంఘాల భవన నిర్మాణ శిలాఫలక ఆవిష్కరన

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 09 (ప్రభాత వార్త):**
జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించనున్న సమ భావన సంఘాల భవనానికి శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మండల తహసీల్దార్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు-దేవాలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపాక సత్యం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్, ఏఈ కుమారస్వామి, సమభావన సంఘాల అధ్యక్షులు కుంభం రమణ, కాగితాల కరుణ శ్రీ, వీబీకె లు సూరుంబ, పద్మ తదితరులతో పాటు ఉపసర్పంచి కమటం స్వర్ణలత రాజు, వార్డు సభ్యులు



గోళ్ళ వేణు, బొల్లం సైదులు, వల్లాల ఖాజా, నోముల స్వాతి నరేష్, కీర్తి విజయ, వెంకటేశ్వర్లు, చింతల దీపిక, సురేష్, కోటమర్తి సుజాత, వీరయ్య, నిమ్మల మహేశ్వరి, సందీప్, తాడూరు నర్సమ్మ, అయ్యన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింగ కృష్ణమూర్తి, దేవాలయ డైరెక్టర్ జెరిపోతుల సోమయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుంభం సత్తయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు, యువత పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చైర్ల బహుకరన

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 09 (ప్రభాత వార్త)**



:అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ఔటోపేషెంట్లకు సౌకర్యం కల్పించేందుకు జాజిరెడ్డిగూడెం మండలం డీసీసీ ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఇరవై ఐదు వేల రూపాయల వ్యయంతో నాలుగు స్టీల్ చైర్లను బహుకరించారు. రోగుల సేవలో ఇవి ఎంతో ఉపయుక్తం అవుతాయని వైద్య సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్ నాయక్, సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, మొరపాక సత్యం, హెల్త్ సూపర్వైజర్ లలిత, ఆరోగ్య సిబ్బంది నసీర్ గౌడ్, సునీత, అనూష తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ అంతరాయం

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 12 (ప్రభాత వార్త):**
జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని 33/11 కేవీ అర్వపల్లి సబ్‌స్టేషన్‌లో వేసవి కార్యాచరణలో భాగంగా నిర్వహించనున్న మెయింటెనెన్స్ పనుల కారణంగా రేపు మంగళవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్ అధికారి వాసా శ్రీకాంత్ తెలిపారు. ఈ వ్యవధిలో అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, కాసర్లపాడు, పర్సాయపల్లి, బొల్లంపల్లి, సీతారామపురం, కొత్తగూడెం, తుంగగూడెం గ్రామాలకు విద్యుత్ నిలుపుదల ఉండనుంది. ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## దాతల సేవలు అభినందనీయం.



**త్రిపురారం,ఫిబ్రవరి 9. ప్రభాతవార్త:.**
ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల సౌకర్యార్థం దాతలు ముందుకు వచ్చి సేవలు అందించడం అభినందనీయమని ప్రభుత్వ ఉపాధ్యాయులు లక్ష్మయ్య, గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన యువత పరీక్ష ప్యాడ్స్, స్కేల్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దయాకర్, శారదాబాయి, గ్రామ యువకులు సింగం మహేష్, బాలకృష్ణ,లోకేష్, నాగేందర్ తదితరులున్నారు.

## కార్మికుల పొట్టలు కొట్టి కార్పొరేట్ జేబులు నింపుతున్న మోడీ

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 9:**
కార్మికుల కడుపుని కొట్టి బడా పెట్టుబడిదారుల జేబులో నింపడం కోసమే నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, జిల్లా నాయకులు ఎస్కే బషీర్ ఆవేదన వ్యక్తపరిచారు. సోమవారం హాలియాలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాలు చేసి ప్రతి సమయంలోను సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను సైతం రద్దుచేసి పెట్టుబడుదారుల జేబులు నింపడం కోసమే వాళ్ళకు అనుగుణంగా నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చారని తక్షణమే వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి పథకంలో ఎందరో పేదలకు ఉపాధి అందిస్తున్న ఈ పథకాన్ని విబిజి రాంజీ పేరుతో కేంద్రం బాధ్యత తప్పించుకొని రాష్ట్రాలపై భారం పెడుతుందని తక్షణమే పివిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని కొనసాగించాలన్నారు. విద్యుత్సరణాల పేరుతో రైతులకు స్మార్ట్ మీటర్లు పెట్టి రైతులపై భారం మోపే విధంగా కుట్రలు చేస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వ రంగ సంస్థలను సైతం ప్రైవేటు వ్యక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతుందన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు, రాజకీయాల కతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జటావత్ రవి నాయక్, సిఐటియు మండల సెక్రెటరీ రేపల్లి వెంకటేశ్వర్లు, పొదిల వెంకన్న తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రిపై దూషణలు - రాజ్యాంగ విలువలకు విఘాతం

రేఖ బోయలపల్లి

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 09 (ప్రభాత వార్త):**



నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన దూషణాత్మక వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించినట్టేనని, ఇవి రాజకీయ విమర్శలు కాదు - రాజ్యాంగ విలువలపై ప్రత్యక్ష దాడి అని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి తీవ్రంగా ఖండించారు.
బీజేపీకి ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేకపోవడంతోనే వ్యక్తిత్వ హననం, విష రాజకీయాలు ఆయుధాలుగా మారాయంటూ మండిపడ్డారు. నిరుద్యోగం, ధరల మోత, రైతుల కష్టాలపై స్పందించని నేతలు అసభ్య భాషతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, ఇది రాజకీయ పతనానికి పరాకాష్ట అని విమర్శించారు.అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ ఎంపీ గౌరవ్ గోగోయ్‌పై చేసిన వ్యాఖ్యలు కూడా అదే బీజేపీ విష సంస్కృతికి నిదర్శనమని డా. రేఖ ఆగ్రహించారు. ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిపై దూషణలు చేయడం అంటే ప్రజల తీర్పునే అవమానించడం అని పేర్కొన్నారు. ధర్మపురి అరవింద్, హిమంత బిశ్వ శర్మ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, ద్వేష ప్రసంగాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "తెలంగాణ నేలపై విష రాజకీయాలకు చోటులేదు.. అబద్ధాలపై సత్యం, అహంకారంపై ప్రజాశక్తి తప్పక గెలుస్తుంది" అని డా. రేఖ హెచ్చరించారు.

## కస్తూర్బా లో మెనూ ప్రకారం భోజనం అందించాలి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 9:**



కస్తూర్బా లో విద్యార్థులకు మెనూ ప్రకారం పూర్తిస్థాయి శుభ్రత పాటిస్తూ భోజనం అందించాలని అనుముల మండల విద్యాధికారి శ్రీనయ్య సూచించారు. సోమవారం హాలియాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిహెచ్ఎం శైలజా ఆధ్వర్యంలో 16 మంది ప్యానెల్ ఉపాధ్యాయులచే పర్యవేక్షణలో పాల్గొని మాట్లాడుతూ నిత్యం స్టోర్ రూమ్ ను శుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా టీం లీడర్ జిహెచ్ఎం శైలజ మాట్లాడుతూ తరగతి గదికి వచ్చేటప్పుడు ఉపాధ్యాయుడు పూర్తి సంసిద్ధతతో రావాలని నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేలా చూడాలని విద్యార్థును ల పరిశుభ్రత, భద్రత పట్ల శ్రద్ధతో పని చేయాలని సూచించారు. వారి వెంట ఎస్ ఓ హైమావతి, టీం ఉపాధ్యాయ సభ్యులు, కస్తూర్బా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి:

**"జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 09 (ప్రభాత వార్త):**




రామన్నగూడెం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో సర్పంచ్ కర్నాటి వెంకన్న మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలు అందరూ బ్యాంకుల్లో ఖాతాలు తెరచుకొని బ్యాంకులు అందించే పథకాలు, సేవింగ్స్ అవకాశాలు, ప్రభుత్వ ప్రయోజనాలు, జీవిత భీమా వంటి కీలక సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తదుపరి కళాకారులు బుర్రకథ రూపంలో ఖాతాదారుల హక్కులు, లాభాలు, ఆర్థిక భద్రత ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన పెంచారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ నెమలికొండ, ఉప సర్పంచ్ లింగంపల్లి రవీందర్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలన

**నూతనకల్... ఫిబ్రవరి 09 ప్రభాతవార్త..**



మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఎంపీడీవో సునీత పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు అనంతరం గ్రామపంచాయతీలోని రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్ పంచాయతీ కార్యదర్శి ప్రవళిక ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## తైక్వాండోలో ప్రతిభ కనబరిచిన మహర్షి స్కూల్ విద్యార్థులు

**బీబీనగర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

మనలో ఒక్కొక్కరికి ఏదో ఒక ఆట అంటే ఇష్టం ఉంటుంది కదా! అలాగే కొందరు కరాటే, జూడో లాంటి యుద్ధ క్రీడలు అంటే బాగా ఇష్టపడతారు. వారిలో కొంతమంది వాటిని సీరియస్ గా నేర్చుకుంటారు కూడా. అలా మహర్షి మోడల్ హై స్కూల్ విద్యార్థులు తైక్వాండో లో సత్తా చూపిస్తున్నారు. మండలంలోని వెంకిర్యాల గ్రామంలోని మహర్షి మోడల్ హై స్కూల్ విద్యార్థులు ఘట్కేసర్ మండలం ఎదులాబాద్ లో నిర్వహించిన జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో ఆరు ఆరుగురు విద్యార్థులు పాల్గొని మూడు బంగారు మూడు రజత పథకాలు సాధించినట్లు పాఠశాల



ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ పి. మల్లేశం గౌడ్ తెలిపారు. దేవదత్, సంజయ్, అఖిలేష్ లు బంగారు పతకాలు సాధించగా, సహస్ర, సాత్విల్, సాయి సహస్ర రజత పథకాలు సాధించారని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ పి. జ్యోతి, కోచ్ జి. నాగరాజు, పిఈటి జి. శ్రీహరి రాజు లు పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## దళిత సర్పంచ్ ను అవమాన పరుస్తున్నారని ఫిర్యాదు

**బీబీనగర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

మండలంలోని పడమటి సోమవారం గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య ను దళిత, ప్రతిపక్ష పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఎండోమెంట్ అధికారులు అవమాన అవమాన పరుస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు, ఆర్డీవో కృష్ణారెడ్డి లకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 11 నుండి జరిగే శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్ కు ప్రాధాన్యత ఇవ్వకుండా స్థానిక ఎండోమెంట్ అధికారులు ప్రాధాన్యత ఇవ్వకుండా వ్యవహరిస్తున్న తీరును అధికారులకు వివరించారు. గతంలో జరిగిన బ్రహ్మోత్సవాలలో సర్పంచ్ పేరును కరపత్రాల్లో పెట్టే వారిని ఇప్పుడు అధికార పార్టీ నేతపై గెలుపొందిన దళిత సర్పంచ్ పేరు



పెట్టకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అధికార పార్టీ నేతల వత్తిళ్లకు తలగి ఎండోమెంట్ అధికారులు గ్రామ ప్రథమ పౌరుడైన దళిత సర్పంచ్ ను అగౌరవపరిస్తే ఎదురయ్యే ఇబ్బందులను అధికారులే ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ రకమైన వరవడికి సహకరిస్తున్న అధికారులు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ బద్దం అంజయ్య, ఉప సర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్, పాలకమండల సభ్యులు, నాయకులు ఉన్నారు.

## బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



:ప్రతి ఒక్కరు బ్యాంక్ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని తెలుపుతూ మండలంలోని మగ్దం పల్లి, కొండమడుగు గ్రామాల్లో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ల ఆధ్వర్యంలో ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించారు. గ్రామీణ ప్రజలకు బ్యాంకు సేవలు, కేవైసీ అప్ డేటింగ్, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం,అటల్ పెన్షన్ యోజన పథకం, క్రాఫ్ లోన్, పొదుపు సంఘాల మహిళలకు లోన్లు, విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్ లపై ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలిపారు. ఆయా కార్యక్రమంలో ఆర్ఎం ఆశాలత, ఎస్ఎంఒ మురళీకృష్ణ, ఎఫ్ఐ విష్ణు, బీబీనగర్ బ్రాంచ్ మేనేజర్ రాహుల్ కుమార్, కొండమడుగు బ్యాంక్ మేనేజర్ అలేఖ్య ఫీల్డ్ ఆఫీసర్ లూ శిరీష, మంజుల, క్యాషియర్ పనింద్ర, కళాకారులు రాఘవేంద్ర, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి మున్సిపాలిటీ 13 వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త**

:మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ 13 వార్డులకు రాను 13 వార్డులు కేవలం చేసుకుంటుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు, మున్సిపల్ కేంద్రంలో పలు వార్డులలో కుమార్ రెడ్డి ప్రచారం చేశారు, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం ఉన్న విధాలుగా ఆదుకున్నదని కాంగ్రెస్ పార్టీ తో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, తెల్ల రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వదే అని చెప్పారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



## ప్రశాంత వాతావరణంలో ప్రజల ఓటు హక్కు వినియోగించుకోవాలి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



: మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని భువనగిరి డిఎస్పి రవీందర్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ప్రధాన వీధులైన హైదరాబాద్ చౌరస్తా, ఆజాద్ రోడ్, గాంధీనగర్, వినాయక చౌరస్తా ద్వారా పోలీసులు ఫ్లాగ్ మార్చ్, కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. రాజకీయ నాయకులు తమ కార్యకర్తలకు సరైన సూచనలు, సలహాలు అందజేయాలని అన్నారు ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసులు, కవాతు యాక్షన్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## వైద్యం పేరుతో బంగారం అపహరన

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:**



వైద్యం పేరుతో ఇంటికి వచ్చి నాలుగు తులాల పుస్తెలతాడు అపహరణ ఘటన మున్సిపల్ కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితురాలు వంగూరి ప్రణీత తెలియజేసిన వివరాల ప్రకారం గత కొంతకాలం సంతానం కోసం ఎదురుచూస్తున్న వంగూరి రాజ్ కుమార్ ప్రణీత దంపతులు గుర్తుతెలియని వ్యక్తి ఇంటికి వచ్చి మీకు రెండు నెలలు సంతానం కలుగా చేస్తామని మాయమాటలు చెప్పి చేతులతో లిక్విడ్ ప్రణితకు పూసి బంగారం పక్కకు పెట్టి స్నానం చేసి రమ్మని చెప్పారు, కాగా స్నానం చేయడానికి వెళ్ళిన మహిళను చూసి పక్కకు పెట్టిన నాలుగు తులాల పుస్తెలతాడు(ఆరు లక్షల విలువగల) అపహరించుకొని ద్విచక్ర వాహనంపై వెళ్లిపోయాడు స్నానం చేసి ఇంట్లోకి వచ్చిన మహిళ పక్కకు పెట్టిన బంగారం లేకపోవడంతో లబోదిబో అనుకుంటా కేకలు వేసి చుట్టుపక్కల వాళ్ళని పిలిచేలోపే దోచుకున్న బంగారంతో దొంగ కనిపించకుండా పోయాడు, ఈ ఘటనపై స్థానిక ఎస్ఐ కంచర్ల భాస్కర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## క్రీడా విజేతలను అభినందించిన గోలి పింగల్ రెడ్డి

**బీబీనగర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2025 26 ముఖ్యమంత్రి కప్ లో భాగంగా భువనగిరిలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి అభినందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల నైపుణ్యాన్ని ప్రతిభను వెలుగులో తీసుకురావడానికి ముఖ్యమంత్రి 46 రకాల క్రీడలను నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలలో నిర్వహించి అత్యుత్తమ ఆటగాలను ఒలంపిక్ లక్ష ్యంగా తర్ఫీదును ఇచ్చే మహత్తర కార్యాన్ని తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మన్నె బాలరాజు, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి. అక్బర్ పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, అధ్యక్షులు ఎండి. మోహిన్, తుమ్మల నరసింహారెడ్డి, నాగరాజు, ఎండి. అస్లాం, బింగి చంద్రశేఖర్ యాదవ్, వినోద్, కిషోర్, ఎండి. జహంగీర్, పొట్ట శరత్, షోయబ్, భరత్, నాని తదితరులు ఉన్నారు.



## గెలిపించండి....
## వార్డు సమస్యలు పరిష్కరిస్తా....

3 వవార్డు బిజెపి అభ్యర్థి శంకర్ రెడ్డి



నేరేడుచర్ల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ముస్సిపల్ ఎన్నికల్లో తనను గెలిపించండి వార్డు సమస్యలన్నీ పరిష్కరిస్తానని మూడవ వార్డు బిజెపి అభ్యర్థి ఏమి రెడ్డి శంకర్ రెడ్డి కోరారు, ఆయన సోమవారం స్థానిక మూడో వార్డులో గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించిన సందర్భంగా మాట్లా డుతూ వార్డులో సిసి రహదారులు, తాగునీరు, డ్రైనేజీ కాలువలు, పారిశుద్ధం, విద్యుత్ సమస్యలతో పాటు మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు, పెన్షన్ లో మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు, స్థానికంగా ఉంటూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తిస్తూ తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు, వార్డులోని ప్రతి గడపను ప్రతి ఓటర్ ను కలిసి చివరి రోజు ముమ్మరంగా ప్రచారం పూర్తి చేశారు, ఆయన వెంట బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

## బక్కయ్య గూడెంలో నర్సరీ పరిశీలన

నేరేడుచర్ల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం బక్కయ్య గూడెం గ్రామంలో సోమవారం ఎండిఓ డి సోమ సుందర్ రెడ్డి నర్సరీని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పచ్చదనము పరిశుభ్రతకు ఇస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కోరారు ఆయన వెంట ఎంపీ ఓ నాగరాజు, సర్పంచ్ శానం సుభద్ర, ఏటీఎం శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా మహాన్యాస పూర్వక
## ఏకాదశ రుద్రాభి షేకములు

మేళ్ళచెరువు ఫిబ్రవరి 09 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూశంభులింగేశ్వరస్వామివారి ఆలయములో సోమవారం సంధర్భముగా శ్రీస్వయంభూ శివలింగమునకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, అన్నాభిషేకములు, బిల్వ అర్చనలు, పంచామృత అభిషేకములు, మహాలింగార్చన, హారతులు, దైవ నామస్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, విశేషఅర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో చైర్మన్ వెంప్లి లచ్చయ్య, కార్యనిర్వహణా ధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయశర్మ, సాయిమహేష్ శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## యాప్, ఆన్లైన్ ద్వారా వెంటనే యూరియా

మేళ్ళచెరువు ఫిబ్రవరి 09 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మేళ్ళచెరువులో సోమవారం జరిగిన సమావేశములో మండల వ్యవసాయ అధికారి జాకోత్ పద్మ మాట్లాడుతూ యూరియా కావలసిన రైతులంతా యాప్, ఆన్లైన్లో పట్టాదారుపాసుపుస్తకము నెంబరు నమోదు చేసి, వెంటనే అదేరోజున యూరియా బస్తాలు పొందవచ్చని తెలిపారు. యూరియా కావలసిన రైతులు ఎలాంటి ఇబ్బందులకు, అసౌక ర్యాలకు గురికాకుండా ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోవాలని కోరారు. ఇంకా వివరాలు కావలసినవారు మండల వ్యవసాయ అధికారి సెల్ నెం.8977755707 ద్వారా వివరాలను తెలుసుకోవచ్చని అన్నారు. ఈ సమావేశములో రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ బహుకరణ

మేళ్ళచెరువు ఫిబ్రవరి 09 ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం కృషి ఫౌండేషన్ వారు 35వేల రూపాయలు విలువచేసే స్టడీమెటీరియల్ పుస్తకములను బహుకరించారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని అధిక మార్కులను సాధించాలని కోరారు. ఈ కార్య క్రమాలలో కృషి ఫౌండేషన్ ప్రతినిధులు పోశం వెంకటరెడ్డి, మండల విద్యాధి కారి కాకుమాను వెంకటరెడ్డి, రమేశ్, పొనగండ్ల నారపరెడ్డి, ఉపేందర్,సత్యనారాయణప్రసాద్, శ్రీమన్నారాయణ, సునీత, శాంతి, శైలజ, రమాదేవి, శ్రీవాణి, పద్మ, నర్సింహారావు, మోహన్లాల్, రశీదు, రాజశేఖర్, శ్రీనివాసరావు, రమేశ్ తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మిత్ర పక్షాలు
## అభ్యర్థులను గెలిపించాలి

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :



హుజూర్నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ మిత్రపక్షాల కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ఓబిసిసి చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కోరారు. సోమవారం పట్టణంలో పలు వార్డులలో ఆయన పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేసిన చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి కాంగ్రెస్ మిత్రపక్షాల అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థిం చారు. ప్రచారంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అల్లం ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య, మాజీ ఎంపీపీ లు కొండ నాయక్, కుమ్మరి కుంట్ల వెంకట్ నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ కోతి సంపత్ రెడ్డి, గుండు తిరుపతమ్మ, గుండు వెంకటే శ్వర్లు, బచ్చలకూరి బాబు, సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, మామిడి కాశయ్య, రజాక్ బాబా, ఒర్సు వెంకన్న,తోట ఉపేందర్, శివ,రమేష్ కాంగ్రెస్, సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## డిఆర్ సి కేంద్రాన్ని
## పరిశీలించిన జిల్లా కలెక్టర్

నేరేడుచర్ల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



మున్సిపల్2 వ సాధారణ ఎన్నికలలో భాగంగా నేరేడుచర్లలో రాచకొండ సీతారామ నరసయ్య టౌన్ హాల్ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రంలో సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సిబ్బందికి మౌలిక వసతులు లైటింగ్, బాత్ రూమ్ లు, త్రాగునీరు, భోజన సదుపాయాలు కల్పించాలన్నారు, బ్యాలెట్ పేపర్లను పోలింగ్ కేంద్రాలకు ఎస్కార్ట్ తో తరలించాలని సూచించారు, బ్యాలెట్ బాక్సులు సరిగా ఉన్నాయో లేవో తనిఖీ చేసి సిబ్బందికి అప్పగించాలని ఆదేశించారు ఆయన వెంట ఆర్ డి ఓ శ్రీనివాసులు ,మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, తహసిల్దార్ సురగి సైదులు తదితరులు ఉన్నారు

## ఆర్థిక అక్షరాస్యత పై
## అవగాహన అవసరం

చింతలపాలెం (ప్రభాతవార్త) ఫిబ్రవరి 9:




ఆర్థిక అక్షరాస్యత పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మనోజ్ అన్నారు. సోమవారం మండలంలోని దొండపాడు గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కళాజాత కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాజాత విభూది శ్రీనివాస రాజు, ఏడుకొండలు ప్రజలకు బుర్రకథ రూపంలో వివరించారు. అనంతరం మేనేజర్ మాట్లాడుతూ రైతులు తక్కువ వడ్డీతో ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, సకాలంలో తిరిగి చెల్లించాలని అన్నారు. అలా చెల్లించడం వలన ప్రభుత్వాల నుండి వచ్చే సబ్సిడీ వస్తుందన్నారు. డ్వాక్రా సంఘాల వారు కూడా రుణాలు తీసుకొని సకాలంలో కట్టాలని, ముద్ర లోన్లు, హౌసింగ్ లోన్లు, ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా, అటల్ బీహార్ వాజ్పేయి పెన్షన్ బీమా యోజన, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్, ఎస్బిఐ హెల్త్ ఇన్సూరెన్స్ వంటి స్కీములు గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కట్టంగూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త,

కట్టంగూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత యందు విద్యనభ్యసించిన 20072008 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులంతా కలిసి తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమ్మేళనం లో పూర్వ విద్యార్థులంతా సమావేశమయ్యారు. 20 ఏండ్ల క్రిందటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం గురువులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, విశ్రాంత ప్రధానో పాధ్యాయులు యం.వెంకట్ రెడ్డి, లింగారెడ్డి, కొమ్ము శ్రీను, ఎబినేజర్, కె.వెంకటేశ్వర్లు, సుజాత, ఆదిమూలం శ్రీనివాస్, లతాకుమారి, నాగమణి, హాజరుకాగా పూర్వ విద్యార్థులు అక్కెనపల్లి భాస్కర్, అబ్బగోని లక్ష్మణ్, చౌగోని అనిల్, భూపతి గణేష్, శివశంకర్ రెడ్డి, పోగుల జ్యోతి, పోగుల శాంతి, గుండు అమల, బత్తిని రేణుక, చెరుకు మహేశ్వరి, వాణి, అనిత, గాదగోని కవిత, ఐతగోని నాగమణి, ఐతగోని ఉమా, కళ్యాణి, రాజేశ్వరి పాల్గొన్నారు.



## 15 లక్షల విలువైన వాహనాలు, మకరతోరణం, శఠారీల బహుకరన

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానానికి సూర్యాపేటకు చెందిన ఉప్పల అశోక్ సోదర బృందం సుమారు రూ.15 లక్షల విలువైన పలు ఆలయ ఉపకరణాలను విరాళంగా అందజేశారు.సోమవారం ఆలయ ఈవో భవానీ శంకర్ సమక్షంలో ప్రధాన ఆలయంలోని ముఖమండపంలో రాగిపై బంగారు తాపడం చేసిన హనుమంత గజవాహనాలు, మకరతోరణం, రెండు కటారులు, శఠారీలను దేవస్థానానికి బహుకరించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో భవానీ శంకర్ దాతలను ప్రత్యేకంగా అభినందించి, విరాళాలపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాత కుటుంబ సభ్యులు ప్రధానాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ముఖమండపంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనం చేసుకున్నారు.ఆలయ అభివృద్ధికి దాతల సహకారం ప్రశంసనీయమని ఆలయ అధికారులు పేర్కొన్నారు.




## పోలింగ్ డేకు సెలవు ఓటు హక్కుకు గౌరవం

**మున్సిపాలిటీ ఎన్నికల్లో 100 శాతం పోలింగ్ లక్ష్యంఈ నెల 11న జిల్లావ్యాప్తంగా స్థానిక సెలవు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందేనని స్పష్టమైన సంకేతం ఇస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు ఈ నెల 11వ తేదీ (బుధవారం) పోలింగ్ రోజున స్థానిక సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట, పోచంపల్లి, చౌటుప్పల్, మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలకు సాధారణ సెలవు వర్తిస్తుందని కలెక్టర్ వెల్లడించారు. ప్రైవేట్ ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు...ఎన్నికల పరిధిలోని షాపులు, వ్యాపార సంస్థలు, ప్రైవేట్ కంపెనీలు, ఫ్యాక్టరీలు తదితరాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వేతనంతో కూడిన సెలవు కల్పించాలని ఆదేశించారు. ఈ నిబంధనను ఉల్లంఘించిన యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. విద్యాసంస్థలకు మూడు రోజులు సెలవు.ఎన్నికల నిర్వహణకు ఉపయోగిస్తున్న ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కళాశాలలు ఈ నె10వ తేదీ (మంగళవారం) – పోలింగ్‌కు ముందు రోజు,11వ తేదీ (బుధవారం) – పోలింగ్ రోజు,13వ తేదీ (శుక్రవారం) – ఓట్ల లెక్కింపు రోజుసెలవులు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. ఓటు హక్కు వినియోగమే ప్రజాస్వామ్య బలంఎన్నికల రోజు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, భయాందోళనలకు తావులేకుండా ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో 100 శాతం పోలింగ్ సాధించడమే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.



## ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : ఫిబ్రవరి 25**

నుంచి మార్చి 18 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల వార్షిక పరీక్షలను ఎలాంటి అవాంతరాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం భువనగిరిలోని మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొని పరీక్షల నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరీక్షల నిర్వహణకు 28 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం 6550 మంది, ద్వితీయ సంవత్సరం 6263 మంది కలిపి మొత్తం 12,813 మంది విద్యార్థులు హాజరుకానున్నారని వెల్లడించారు.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పరీక్షలకు విద్యార్థులు ఉదయం 8 గంటలలోపే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. విధులు నిర్వహించే అధికారులు అత్యంత అప్రమత్తతతో బాధ్యతలు నిర్వర్తించాలని ఆదేశించారు.భద్రత–సౌకర్యాలపై ప్రత్యేక దృష్టిప్రశ్నపత్రాల తరలింపులో కఠిన భద్రతా చర్యలు తీసుకోవాలని, పరీక్షల సమయంలో విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో త్రాగునీరు, శానిటేషన్ సౌకర్యాలు కల్పించాలని సూచించారుపరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ పరీక్షలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటాయని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మోహన్ రావు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**ఓటింగ్ శాతం పెరిగేలా విస్తృతస్థాయిలో అవగాహన**

**రేపటి పోలింగ్ ఏర్పాట్లన్నీ పూర్తి**

**ఓటు హక్కును వినియోగించుకోనున్న లక్ష 32వేల711 మంది ఓటర్లు**

**102 వార్డులకు 353 మంది అభ్యర్థులు**

**పోటీలో 202 కేంద్రాల్లో పోలింగ్ ఎన్నికల నిర్వహణకు 1028 మంది సిబ్బంది**

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త)**

:జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హనుమంతరావు తెలిపారు. ప్రభాతవార్తతో ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఎన్నికల ఏర్పాట్లపై సమగ్ర వివరాలు వెల్లడించారు.జిల్లాలోని 102 వార్డులకు గాను 353 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, లక్ష 32 వేల 711 మంది ఓటర్లు తమ ఓటుహక్కునువినియోగించుకోనున్నారని తెలిపారు. మొత్తం 202 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, వాటిలో 51 కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

**ఓటర్ల వివరాలు..**

..ఈ ఎన్నికల్లో లక్ష 32 వేల 711 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పురుష ఓటర్లతో పాటు మహిళా ఓటర్ల సంఖ్య గణనీయంగా ఉండటంతో పోలింగ్ శాతం పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. యువ ఓటర్లను ఆకర్షించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

**భద్రతపై ప్రత్యేక దృష్టి..**

.జిల్లాలో 51 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి, అక్కడ అదనపు పోలీస్ బలగాలు, హోంగార్డులు, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను మోహరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నాయి.

**సిబ్బంది సమన్వయం....**

ఎన్నికల నిర్వహణకు 1028 మంది పోలింగ్ సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు స్పష్టమైన బాధ్యతలతో విధులు నిర్వర్తించనున్నారు. పోలింగ్ సామగ్రి పంపిణీ, రూట్ మ్యాపింగ్ కూడా పూర్తయ్యాయి.

**పోలింగ్ సామగ్రి రెడీ.**

..మొత్తం 449 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయగా, వాటిని పోలింగ్ కేంద్రాలకు తరలించే ప్రక్రియ పర్యవేక్షణతో పూర్తిచేశారు. మాక్ పోల్స్, సీల్ ప్రక్రియలపై సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.

**ఓటింగ్ శాతం పెంపే లక్ష్యం.**

..స్వీప్ కార్యక్రమాల ద్వారా ఇంటింటా ప్రచారం, ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్స్, అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఓటు మన హక్కుబాధ్యత అనే నినాదంతో ప్రజలను పోలింగ్ బూత్‌లకు రప్పించే ప్రయత్నం జరిగింది.

**ఓటింగ్ శాతం పెంపుపై దృష్టి.**

..ఓటర్లలో అవగాహన పెంచేందుకు విస్తృత స్థాయిలో ప్రచారం చేపట్టామని, స్వీప్ కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లామని కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు.

**కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి..**

.పోలింగ్ అనంతరం ఈనెల 13న జిల్లా కేంద్రంలోని దివ్య బాల విద్యాలయం లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇందుకు గాను 105 మందిని కౌంటింగ్ సిబ్బందిగా ఎంపిక చేశామని, కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, భద్రతా బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**ప్రశాంత ఎన్నికలే లక్ష్యం..**

.ఎన్నికల కోడ్‌ను కచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

